E KABURU - Digital News Paper
E-PAPER
ఈ-కబురు
@ekaburu.com
ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం
హైదరాబాద్ (తేదీ) 14-05-2026 (వారం) గురువారం సంపుటి: 02 || సంచిక:131|| పేజీలు–6
www.ekaburu.com

బంగారం, వెండిపై దిగుమతి సుంకం పెంపు

04

కదులుతున్న నీట్ లీక్ డొంక

పాస్‌వర్డ్ ఆధారిత పీడీఎఫ్ రూపంలో నీట్‌యూజీ 'గెస్ పేపర్'

'ప్రైవేటు మాఫియా' పేరుతో సోషల్ మీడియా గ్రూపులో షేర్

దేశవ్యాప్తంగా సీబీఐ సోదాలు

ఐదుగురి అరెస్టు.. అదుపులో 24 మంది

ఈకబురు, జైపుర్, పుణె, దిల్లీ, ముంబయి: నీట్‌యూజీ ప్రశ్న పత్రం లీక్ డొంక కదులుతోంది. కేసు దర్యాప్తును చేపట్టిన సీబీఐ ఇప్పటివరకూ ఐదుగురిని అరెస్టు చేసింది. రెండు డజన్ల మందిని అదుపులోకి తీసుకుంది. మరోవైపు దేశవ్యాప్తంగా సంస్థ పలుచోట్ల సోదాలు నిర్వహించింది. అనుమానితులకు చెందిన పలు డిజిటల్ పరికరాలు, మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లను సీజ్ చేసింది. వాటిని ఫోరెన్సిక్ పరీక్షలకు పంపింది. అరెస్టయిన వారిలో రాజస్థాన్‌లోని జైపుర్‌కు చెందిన మంగీలాల్ బివాల్, వికాస్ బివాల్, దినేశ్ బివాల్ ఉన్నారు. హరియాణాలోని గురుగ్రామ్‌కు చెందిన యశ్ యాదవ్, మహారాష్ట్రలోని నాసిక్‌కు చెందిన శుభం ఖైర్నార్‌లనూ సీబీఐ అరెస్టు చేసింది. ఖైర్నార్‌ను సీబీఐ దిల్లీకి తరలించింది.

మిగతా 2లో

ఖమ్మం, వరంగల్, కరీంనగర్‌కు వాటర్ రింగ్ రోడ్డు

పట్టణాభివృద్ధికి 'మెగా' నిర్ణయాలు

మెగా గ్రోత్ కారిడార్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

నల్లగొండ, యాదగిరిగుట్ట మధ్య టెంపుల్ కారిడార్

హైదరాబాద్‌లో ఉబర్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ విస్తరణ

ఈ-కబురు, హైదరాబాద్

ప్రధాన నగరాలు, పట్టణ ప్రాంతాలను వృద్ధి కేంద్రాలుగా మార్చడంలో భాగంగా మెగా గ్రోత్ కారిడార్ ప్రణాళికపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం అధికారులతో సమీక్షించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని పట్టణ కేంద్రంగా అభివృద్ధికి బాటలు వేసేలా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఖమ్మం, వరంగల్, కరీంనగర్ కార్పొరేషన్లకు ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. ఇందుకు అవసరమైన ఎస్టీపీలు డిజైన్ చేయాలని సీఎం ఆదేశించారు. రాబోయే ఎయిర్‌పోర్టులను దృష్టిలో ఉంచుకొని రోడ్లు నిర్మించాలన్నారు.

మిగతా 2లో

నికార్సైన కాంగ్రెస్ లీడర్ రేవంత్ రెడ్డి

రాష్ట్రం లో బీజేపీ వీక్ గా ఉందన్న విషయం మోడీ కి అర్థం అయ్యింది

దేశంలోకమ్యూనిస్ట్ లేరని అనుకుంటే తప్పు..ఇప్పటినే కమ్యూనిస్ట్ లు సజీవంగా ఉన్నారు

పొదుపు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది

03

విజయ్@144

తమిళనాట బలపరీక్షలో నెగ్గిన టీవీకే ప్రభుత్వం

అన్నాడీఎంకే నుంచే 25 మంది అనుకూల ఓటు

వ్యతిరేకించినవారు 22 మందే.. డీఎంకే వాకౌట్

మిగతా 2లో

02

చైనాలో ట్రంప్

3 రోజుల పర్యటనను ప్రారంభించిన అమెరికా అధ్యక్షుడు

ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం.. నేడు, రేపు జిన్‌పింగ్‌తో చర్చలు



03

గచ్చిబౌలిలో ఘోరం

...లిఫ్ట్‌లో ఇరుక్కుని ఐదేళ్ల చిన్నారి మృతి

ఈ-కబురు, గచ్చిబౌలి : గచ్చిబౌలి గౌలిదొడ్డిలోని మహిళా పీజీలో విషాదం చోటుచేసుకుంది.. లిఫ్ట్ గ్రిల్‌లో దుస్తులు ఇరుక్కోవడంతో ఐదేళ్ల చిన్నారి మృతి చెందింది.. మధ్యాహ్నం డయల్-100కు సమాచారం అందడంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు.

మోదీ కాన్వాయ్ 'తగ్గింపు'

గణనీయంగా తగ్గిన వాహనాల సంఖ్య

గుజరాత్, అస్సాం పర్యటనల్లో పరిమిత సంఖ్యలోనే..

మోదీ బాటలో నడుస్తున్న బీజేపీ ముఖ్యమంత్రులు

ఇంధన పొదుపుపై దృష్టి పెట్టాలని ప్రజలకు పిలుపు

ఈకబురు, న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా పలువురు బీజేపీ ముఖ్యమంత్రులు, నాయకులు పొదుపు చర్యలకు శ్రీకారం చుట్టారు. ఇంధన వినియోగాన్ని తగ్గించుకోవాలని మోదీ ఇటీవల హైదరాబాద్ పర్యటనలో పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఆయన కాన్వాయ్‌లో వాహనాల సంఖ్యను గణనీయంగా తగ్గించారు.

మిగతా 2లో

విచారణకు రాని భగీరథ్

03

పొదుపు మంత్రంతోనే ఆర్థిక స్థిరత్వం .. ప్రధాని సూచనలు పాటిద్దాం

ఈకబురు,అమరావతి, :
పశ్చిమ ఆసియా యుద్ధ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన 8 అంశాలను పాటించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. ఒకటి రెండు రోజుల్లో దీనిపై రాష్ట్ర ప్రభుత్వ పరంగా కూడా ఓ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఇలాంటి క్లిష్ట సమయాల్లో ప్రభుత్వాలతో పాటు పౌరులు కూడా బాధ్యతగా ఉండి తాత్కాలికంగా వచ్చే ఇబ్బందులను అధిగమించాలని సూచించారు. పెట్రోలు, డీజిల్ వినియోగం తగ్గించాలని, దీని వల్ల విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుందన్నారు. 'వర్క్ ఫ్రమ్ హోమ్ అనేది రియాలిటి. ఇంటి నుంచే ప్రపంచం మొత్తం పనిచేసే పరిస్థితి వస్తుంది. దీనిని ప్రోత్సహించాలి. ప్రభుత్వంలోనూ ఈ తరహా విధానాన్ని అమలు చేసే పరిస్థితులు వస్తాయి. దేశం మొత్తం దుబారాను తగ్గించాలి. పెద్ద పెద్ద కాన్వాయ్ వాహనాల్లో వెళ్లటం అందరికీ చాలా పెద్ద ఫ్యాషన్‌గా మారింది. కాన్వాయ్ వాహనాల సంఖ్య తగ్గించి ప్రజా ప్రతినిధులు ఆదర్శంగా నిలవాలి. సెక్యూరిటీని కూడా కుదించుకోవాలి. విదేశీ పర్యటనలు తగ్గించుకోవాలన్న ప్రధాని సూచనలను పాటిద్దాం. బంగారం కొనడాన్ని కూడా తగ్గించాలని ప్రధాని చెప్పారు. దీనిపైనా ప్రజలు ఆలోచన చేయాలి. మన దేశంలో, రాష్ట్రంలోనూ మంచి పర్యాటక ప్రాంతాలున్నాయి. ప్రజలు

మిగతా 3లో

బండి సంజయ్ కుమారుడిపై లుక్ ఔట్ నోటీసులు జారీ చేయాలి

- విదేశాలకు పారిపోకుండా చర్యలు చేపట్టాలి.. బాధితురాలికి న్యాయం చేయాలి
- పాలమూరు-రంగారెడ్డి జాతీయ హోదాపై ప్రధాని నోటి వెంట ఒక్క మాట రాలేదు
- సీఎం రేవంత్ రెడ్డి అడగలేదు.. బీఆర్ఎస్ ప్రశ్నించలేదు
- ప్రధాని ఆంధ్రాకు పైసలు ప్రకటించి... మనకు పొదుపు సూత్రాలు చెప్పిండు
- నీళ్ల కోసమే ఏర్పడిన తెలంగాణలో మన వాటాను కూడా వాడుకోలేని దుస్థితిలో ఉన్నాం
- మమ్మల్ని ప్రజలు ఆశీర్వదిస్తారు.. అధికారంలోకి వచ్చాక వాటర్ కమిషన్ ఏర్పాటు చేస్తాం
- సాగు యోగ్యమైన ప్రతి గుంట భూమికి నీళ్లిస్తాం
- తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) చీఫ్ కల్వకుంట్ల కవిత

03

కింగ్ కొట్టేశాడు.. కోహ్లి మెరుపు శతకం

06

చైనాలో ట్రంప్

ఈకబురు, బీజింగ్, మే 13: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం చైనా పర్యటనను ప్రారంభించారు. బీజింగ్ విమానాశ్రయంలో దిగిన ఆయనకు చైనా ఉపాధ్యక్షుడు హన్ జెంగ్ స్వయంగా స్వాగతం పలికారు. తద్వారా ట్రంప్ పర్యటనకు ఎంత ప్రాధాన్యం ఇస్తుందో చైనా తెలియజేసినట్లయిందని విశ్లేషకులు భావిస్తున్నారు. సాధారణంగా చైనాకు పుతిన్ సహా విదేశీ నేతలు ఎవరు వచ్చినా ఎయిర్‌పోర్టులో ఆయా రాష్ట్రాల ఉన్నతస్థాయి ప్రతినిధులే స్వాగతం పలుకుతుంటారు. ట్రంప్ విషయంలో చైనా ఈ సంప్రదాయాన్ని పక్కన పెట్టటం విశేషం. విమానాశ్రయంలో ట్రంప్‌నకు చైనా సైనిక దళం గౌరవ వందనం సమర్పించింది.. ట్రంప్ వెంట ఆయన కుమారుడు ఎరిక్, కోడలు లారా, టెస్లా అధిపతి ఎలాన్ మస్క్, ఆపిల్ సీఈఓ టిమ్ కుక్ తదితర వ్యాపారవేత్తలున్నారు. గురు, శుక్రవారాల్లో ట్రంప్, చైనా అధినేత జిన్‌పింగ్ పలు అంశాలపై చర్చలు జరపనున్నారు. దీనిపై ట్రంప్ సోషల్ మీడియాలో ఓ పోస్టు కూడా పెట్టారు. 'చైనా ద్వారాలు తెరవాలని, తద్వారా ఈ తెలివైన వ్యక్తులు (అమెరికా వ్యాపారవేత్తలు) మీతో కలిసి పని చేసి చైనాను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తారని అసాధారణ నాయకుడైన ప్రెసిడెంట్ జిన్‌పింగ్‌కు విజ్ఞప్తి చేస్తా' అని పేర్కొన్నారు. కాగా.. వాణిజ్యం, సుంకాలు, ఏఐ, టెక్నాలజీ, తైవాన్, ఇరాన్, పశ్చిమాసియా సంక్షోభం తదితర అంశాలపై ఇరు దేశాలు చర్చలు జరపనున్నాయి. కాగా, ట్రంప్ 2017లో తన తొలి దఫా పాలనలో చైనాలో పర్యటించారు. మళ్లీ ఆ దేశానికి రావటం 9 ఏళ్లలో ఇదే తొలిసారి.

విజయ్@144

ఈకబురు, చెన్నై: తమిళనాట అధికారపార్టీ టీవీకే.. బుధవారం అసెంబ్లీలో నిర్వహించిన బలపరీక్షలో నెగ్గింది. మ్యాజిక్ ఫిగర్ 118 కాగా.. 144 అనుకూల ఓట్లు సాధించింది. అన్నాడీఎంకేలోని ఈపీఎస్ వర్గం ఎమ్మెల్యేలు 22 మందే వ్యతిరేకించారు. ఐదుగురు తటస్థంగా ఓటు వేశారు. వారిలో నలుగురు పీఎంకే, ఒక భాజపా ఎమ్మెల్యే ఉన్నారు. ఎన్డీయేలోని ఏఎంఎంకే ఎమ్మెల్యే సైతం టీవీకేకు మద్దతుగా ఓటేశారు. ఓట్ల లెక్కింపు తర్వాత టీవీకే బలం 108 కాగా, తిరుచ్చి తూర్పు స్థానానికి విజయ్ రాజీనామా చేశారు. తిరుపత్తూర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ సేతుపతి ఎన్నికపై అక్కడ ఒక్క ఓటుతేడాతో ఓడిన పెరియకరుప్పన్ మద్రాస్ హైకోర్టుకు వెళ్లగా.. సేతుపతి ఓటు వేయకూడదని కోర్టు చెప్పింది. హైకోర్టు ఉత్తర్వులపై స్టే కోసం ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లగా అసెంబ్లీలో ఓటింగ్ ముగిశాక అనుకూల ఉత్తర్వులు వచ్చాయి. స్పీకర్ జేసీడీ ప్రభాకర్ ఓటు వేయలేదు. ఇలా టీవీకేకు 3 ఓట్ల బలం తగ్గింది. బుధవారం బలపరీక్షలో 171 మంది ఎమ్మెల్యేలు పాల్గొనగా.. డీఎంకే, డీఎండీకే ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు.

లౌకికవాద ప్రభుత్వాన్ని తెస్తాం

విజయ్

బలపరీక్షలో టీవీకే గెలిచినట్లు స్పీకర్ ప్రభాకర్ ప్రకటించారు. అనంతరం సీఎం విజయ్ ప్రసంగిస్తూ.. తాము లౌకికవాద ప్రభుత్వాన్ని తెస్తామని స్పష్టత ఇచ్చారు. ఓటింగ్ విషయంలో బేరసారాలకు తావులేదని చెప్పారు. డీఎంకే పథకాల్ని కొనసాగిస్తామన్నారు.

పాలన ఇన్‌స్టా రీల్స్‌లో కాదు

ఉదయనిధి స్టాలిన్

వాకౌట్‌కు ముందు ప్రతిపక్షనేత ఉదయనిధి స్టాలిన్ మాట్లాడారు. టీవీకేకు బలం లేదని, తమ కూటమిలోని పార్టీల సాయంతో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయగలిగారని చెప్పారు. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్‌లో ప్రభుత్వాన్ని నడిపే బదులు, వాస్తవిక పాలన తేవాలని విజయ్‌కు సూచించారు.

అన్నాడీఎంకేలో మాటల యుద్ధం

టీవీకేకు షణ్ముగం వర్గం నుంచి 25మంది మద్దతు తెలపగా, ఈపీఎస్ వర్గంలోని 22మంది వ్యతిరేకించారు. తీర్మానంపై మాట్లాడేందుకు ఒక్కో పార్టీ నుంచి ఒకరికే అవకాశమివ్వాల్సి ఉండగా.. ఈపీఎస్, వేలుమణి ఇద్దరితో మాట్లాడించడంతో అసెంబ్లీలో పరస్పరం విమర్శించుకున్నారు.

మా నేత ఈపీఎస్ కాదు

తమ పక్షనేత ఈపీఎస్ కాదని, ఆయన ఫోర్జరీ సంతకంతో స్పీకర్‌కు ఇచ్చిన లేఖ చెల్లదని ఎమ్మెల్యే షణ్ముగం ఆరోపించారు. ఈపీఎస్ వర్గం జారీచేసిన విప్ చెల్లదన్నారు.

ఓటు వేసి ద్రోహం చేశారు

షణ్ముగం పక్షనేతలు పదవులకు ఆశపడుతున్నారని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి ఆరోపించారు. టీవీకేకు మద్దతుగా ఓటువేసిన వారు అన్నాడీఎంకేకు ద్రోహం చేశారన్నారు.

బేరసారాలు జరిగాయి

స్టాలిన్

అన్నాడీఎంకే మద్దతు కోసం బేరసారాలు జరిగాయని మాజీ సీఎం స్టాలిన్ విమర్శించారు. అన్నాడీఎంకే ఎమ్మెల్యేల్ని కొన్నారని, మొదట్లోనే ఇలా ఉంటే చివరికి ఎలా తయారవుతుందోనని ఆందోళన వ్యక్తంచేశారు. టీవీకే ప్రభుత్వ ఏర్పాటుకు డీఎంకే అడ్డుగా ఉండబోదని చెప్పేందుకే తమ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారన్నారు.

జ్యోతిష్కుడి నియామకం రద్దు

జ్యోతిష్కుడు రిక్కీ రాధన్ పండిట్ వట్రివేల్‌ను సీఎం విజయ్‌కి ఓఎస్డీగా నియమిస్తూ మంగళవారం రాత్రి ఉత్తర్వులు వెలువడ్డాయి. దీనిపై మిత్రపక్షాలు, ప్రతిపక్షాలన్నింటి నుంచి పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. బుధవారం అసెంబ్లీలో సైతం వీసీకే, డీఎండీకే వ్యతిరేకించాయి. దీంతో రిక్కీ నియామకాన్ని 24 గంటల్లోపే ప్రభుత్వం వెనక్కి తీసుకుంది.

ఖమ్మం, వరంగల్, కరీంనగర్‌కు 'ఔటర్ రింగ్ రోడ్డు'

హైదరాబాద్: ప్రధాన నగరాలు, పట్టణ ప్రాంతాలను వృద్ధి కేంద్రాలుగా మార్చడంలో భాగంగా మెగా గ్రోత్ కారిడార్ ప్రణాళికపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం అధికారులతో సమీక్షించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని పట్టణ కేంద్రంగా అభివృద్ధికి బాటలు వేసేలా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఖమ్మం, వరంగల్, కరీంనగర్ కార్పొరేషన్లకు ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. ఇందుకు అవసరమైన ఎస్టీపీలు డిజైన్ చేయాలని సీఎం ఆదేశించారు. రాబోయే ఎయిర్‌పోర్టులను దృష్టిలో ఉంచుకొని రోడ్లు నిర్మించాలన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణంలో సాంకేతికతను వినియోగించుకోవాలని సీఎం తెలిపారు. ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ సమావేశంలో సీఎంఓ కార్యదర్శి మాణిక్‌రాజ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ డాక్టర్ టి.కె.శ్రీదేవి, డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ దేవేందర్‌రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

ఈవీలే లీజుకు తీసుకోవాలి..

ఖర్చు తగ్గించుకోవడానికి ఈవీ వాహనాలను ప్రవేశపెట్టాలని, లీజుకు తీసుకునే వాహనాలు కూడా ఈవీలే ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ప్రతి చోట పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీలలో సోలార్ ఎనర్జీ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని, పట్టణ కేంద్రంగా డెవలప్‌మెంట్ ప్లానింగ్ ఉండాలన్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్స్, వేస్ట్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు అర్బన్ ప్లానింగ్‌లో తప్పనిసరిగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

టెంపుల్ కారిడార్..

నల్లగొండ, యాదగిరిగుట్ట మధ్య టెంపుల్ కారిడార్ ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఆదిలాబాద్, నాగోబా, బాసర, కడెం ప్రాజెక్ట్‌లను కలుపుతూ టూరిజం కారిడార్ ఏర్పాటు చేయాలన్నారు. కృష్ణా పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని అలంపూర్ జోగులాంబ ఆలయాన్ని అభివృద్ధి చేయాలని చెప్పారు. మహబూబ్‌నగర్, భూత్పూర్, జడ్చర్లలను కలిపి కారిడార్ ఏర్పాటు చేయాలని సూచించారు. కొత్తగూడెం, పాల్వంచ, సుజాతనగర్ కలిపి కారిడార్ ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారు. వరంగల్, కరీంనగర్, ఖమ్మం కారిడాడ్ భవిష్యత్ తెలంగాణకు చాలా కీలకం అని సీఎం అన్నారు. ఎయిర్‌పోర్ట్ రాకతో ఈ ప్రాంతం రూపు రేఖలు మారనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్: ఉబర్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను హైదరాబాద్‌లో మరింత విస్తరిస్తున్నట్లు ఆ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ) దారా ఖోస్రోషాహి తెలిపారు. అమెరికా వెలుపల ఏర్పాటు చేసిన తొలి సెంటర్ ఇదేనని, ఇక్కడ 600 మంది ఇంజినీర్లు పని చేస్తున్నట్లు వివరించారు. తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీలో ఉబర్ కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి ఆయన ముందుకు వచ్చారు. రాష్ట్రంలో తమ సంస్థ కార్యకలాపాలను భవిష్యత్తులో మరింత విస్తరిస్తామని, దానికి ప్రభుత్వ సహకారం కావాలని ఆయన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. బుధవారం సంస్థ అధికారులతో పాటు ఆయన సీఎంను కలిశారు. ప్రధాన నగరాల్లో పెరుగుతున్న పార్కింగ్ సమస్యపై దృష్టి పెట్టాలని, అవకాశం ఉంటే మల్టీలెవల్ పార్కింగ్ కేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావాలని ఈ సందర్భంగా సీఎం ఉబర్ ప్రతినిధులకు సూచించారు. మెట్రో స్టేషన్ల దగ్గర తగినంత పార్కింగ్ సౌకర్యం లేక అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఈవీ ఛార్జింగ్ సెంటర్లతో పాటు పార్కింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తే బాగుంటుందని కోరారు. ముఖ్యమంత్రి సూచనపై తప్పకుండా అధ్యయనం చేస్తామని ఉబర్ బృందం తెలిపింది. 30 వేల ఎకరాల్లో నిర్మించే ఫ్యూచర్ సిటీలో ప్రపంచస్థాయి 500 కంపెనీలను ఫ్యూచర్ సిటీకి ఆహ్వానిస్తున్నామని, ఇప్పటికే పలు సంస్థలు తమ కార్యకలాపాల కోసం ముందుకు వచ్చాయని సీఎం తెలిపారు. గత డిసెంబరులో ఇక్కడ నిర్వహించిన గ్లోబల్ సమిట్‌లో 100కు పైగా కంపెనీలు పాల్గొని పెట్టుబడులకు ముందుకు వచ్చాయని వివరించారు. ఈ సమావేశంలో ఉబెర్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ (సీబీఓ) మధు కన్నన్, సౌత్ ఆసియా ప్రెసిడెంట్ ప్రభుజీత్ సింగ్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ప్రవీణ్ నిప్పల్లి నాగ, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

మోదీ కాన్వాయ్ 'తగ్గింపు'

ఈకబురు, న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా పలువురు బీజేపీ ముఖ్యమంత్రులు, నాయకులు పొదుపు చర్యలకు శ్రీకారం చుట్టారు. ఇంధన వినియోగాన్ని తగ్గించుకోవాలని మోదీ ఇటీవల హైదరాబాద్ పర్యటనలో పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఆయన కాన్వాయ్‌లో వాహనాల సంఖ్యను గణనీయంగా తగ్గించారు. ఇటీవల దేశీయ పర్యటనల్లో ఈ మార్పు కనిపించింది. ఎస్పీజీ ప్రోటోకాల్ ప్రకారం అవసరమైన భద్రతా అంశాలను కొనసాగిస్తూనే వాహనాల తగ్గింపు జరిగినట్లు అధికార వర్గాలు తెలిపాయి.

హైదరాబాద్ పర్యటన తర్వాత గుజరాత్, అస్సాం పర్యటనల్లో మోదీ వాహన శ్రేణిలో వాహనాలు తగ్గిపోయాయి. కాన్వాయ్‌ని 50 శాతానికి కుదించాలని, సాధ్యమైనంత వరకు ఎలక్ట్రిక్ వాహనాలను చేర్చాలని ప్రధానమంత్రి ఆదేశించినట్లు అధికారులు చెప్పారు. శిలాజ ఇంధనాలతో నడిచే కొత్త వాహనాలు కొనుగోలు చేయొద్దని సూచించినట్లు తెలిపారు. అయితే, కాన్వాయ్‌లో వాహనాల సంఖ్యను తగ్గించినప్పటికీ ప్రధాని భద్రత విషయంలో ఎలాంటి తగ్గింపు లేదని ఎస్పీజీ వర్గాలు పేర్కొన్నాయి.

ప్రధానమంత్రి పిలుపునకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. తనతోపాటు రాష్ట్ర మంత్రుల కాన్వాయ్‌లో వాహనాల సంఖ్యను 50 శాతం తగ్గించాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఇంధన వినియోగంలో తెలివిగా వ్యవహరించాలని ప్రజలను కోరారు. తన కాన్వాయ్ పరిమాణాన్ని కనిష్ట స్థాయికి తగ్గించుకుంటున్నట్లు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ప్రకటించారు. మంత్రులు సైతం ఇదే బాటలో నడవాలని సూచించారు. ఇంధన పొదుపునకు ప్రాధాన్యం ఇవ్వాలని, వ్యక్తిగత వాహనాలను పక్కనపెట్టి, ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు. వాహనాలతో ర్యాలీలు చేయొద్దన్నారు.

బస్సులు, మెట్రో సేవలను ఉపయోగించుకోవాలి

ఢిల్లీలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఉపయోగించే అధికారిక వాహనాలపై ముఖ్యమంత్రి రేఖా గుప్తా పరిమితులు విధించారు. ప్రైవేట్ వాహనాలకు బదులుగా కార్‌పూలింగ్ విధానం పాటించాలని, బస్సులు, మెట్రో సేవలను ఎక్కువగా ఉపయోగించుకోవాలని ఢిల్లీ నగర ప్రజలను కోరారు. రాజస్తాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ కూడా తన కాన్వాయ్‌ని తగ్గించాలని, ముఖ్యంగా భద్రతాపరమైన అంశంలో అనవసరంగా వాహనాలను ఉపయోగించకూడదని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సహా అధికారులు, ప్రజాప్రతినిధులందరూ పొదుపు చర్యలపై వెంటనే దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. అధికారిక పర్యటనల కోసం విమానాలను ఉపయోగించే ముందు ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ నుంచి ముందస్తుగా అనుమతి పొందాలని మహారాష్ట్ర ప్రభుత్వం మంత్రులకు సూచించింది. తాను ఇకపై హెలికాప్టర్లు, విమానాలకు బదులుగా రైళ్లు, రాష్ట్ర రవాణా సంస్థ బస్సులు, ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించుకుంటానని గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్ వెల్లడించారు. ఇంధనాన్ని ఆదా చేయడానికి అధికారిక కాన్వాయ్ పరిమాణాన్ని తగ్గిస్తానని తెలిపారు. విదేశీ ప్రయాణాలను తగ్గించుకోవాలన్న ప్రధానమంత్రి విజ్ఞప్తి నేపథ్యంలో తన అమెరికా పర్యటనను రద్దు చేసుకున్నట్లు గుజరాత్ ఉప ముఖ్యమంత్రి హర్ష్ సంఘ్వీ పేర్కొన్నారు. తాను ఉపయోగించే వాహనాల సంఖ్యను సగానికి తగ్గించుకున్నానని, అవసరమైనప్పుడు మాత్రమే అధికారిక పర్యటనలు చేపడతానని బిహార్ ఉప ముఖ్యమంత్రి విజయ్ కుమార్ చౌదరీ ప్రకటించారు. తన కాన్వాయ్ పరిమాణాన్ని తగ్గించానని, భవిష్యత్తులో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంపై ప్రత్యేకంగా దృష్టి పెడతానని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి తెలిపారు. హిమాచల్ గవర్నర్ కవిందర్ గుప్తా లోక్ భవన్‌ను ఇంధన పరిరక్షణ ప్రాంతంగా ప్రకటించారు. ఇంధన పొదుపు ఉద్యమానికి నాయకత్వం వహించాలని విశ్వవిద్యాలయాలకు విజ్ఞప్తి చేశారు.

కదులుతున్న నీట్ లీక్ డొంక

ఈ కేసులో పెద్ద తలకాయలు ఉన్నాయని, వారిని రక్షిస్తున్నారని, తనలాంటి సామాన్యులను వేధిస్తున్నారని ఓ నిందితుడు ఆరోపించారు. జైపుర్‌లో అతడిని కోర్టులో హాజరుపరిచేందుకు తీసుకెళ్తుండగా మీడియాతో మాట్లాడేందుకు ప్రయత్నిస్తూ ఈ వ్యాఖ్యలు చేశాడు. రాజస్థాన్‌లో నీట్ ప్రశ్న పత్రం లీకైనట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో మొత్తం పరీక్షను మంగళవారం జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) రద్దు చేసిన సంగతి తెలిసిందే. 23 లక్షల మంది విద్యార్థులకు మళ్లీ పరీక్షను నిర్వహించనున్నట్లు సంస్థ ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వ సూచనలతో దర్యాప్తును సీబీఐకి అప్పగించింది. దీంతో ఈ కేసును తొలుత దర్యాప్తు చేసిన రాజస్థాన్ ప్రత్యేక ఆపరేషన్స్ గ్రూప్‌తో కలిసి సీబీఐ విచారణ జరుపుతోంది.

పలువురి విచారణ

నీట్‌యూజీ ప్రశ్నపత్రం లీక్‌కు సంబంధించి సికార్, ఝుంఝునూ, అలవర్, జైపుర్ సిటీ, జైపుర్ గ్రామీణ సంయుక్త పోలీసుల బృందాలు.. 150 మందికిపైగా విద్యార్థులను విచారించాయి. లీక్‌లో కోచింగ్ సెంటర్ల పాత్ర నేరుగా ఉన్నట్లు ఆధారాలు లభించలేదని పోలీసులు తెలిపారు. ఒక కన్సల్టెంట్, విద్యార్థుల ద్వారా అనేక ఛానళ్లలో 'గెస్ పేపర్' పేరుతో పీడీఎఫ్ సర్కులేట్ అయింది. గెస్ పేపర్‌ను ప్రింట్ తీసి విద్యార్థులకు అందించిన దుకాణ యజమానినీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

రాజస్థాన్‌లోనే ఎక్కువ మందికి..

నీట్‌యూజీ ప్రశ్నపత్రం.. 'ప్రైవేటు మాఫియా' పేరుతో ఏర్పాటు చేసిన సోషల్ మీడియా గ్రూపు ద్వారా 'గెస్ పేపర్' పేరుతో పాస్‌వర్డ్ ఆధారిత పీడీఎఫ్ రూపంలో రాజస్థాన్‌లో చాలా మందికి చేరింది. ప్రశ్నపత్రంలోని ప్రశ్నలు చాలా వరకు ఉన్న 'గెస్ పేపర్'ను కేరళలో ఎంబీబీఎస్ చదువుతున్న రాజస్థాన్ సికార్‌కు చెందిన విద్యార్థి తొలుత రాజస్థాన్‌లోని ఓ హాస్టల్ ఓనర్‌తోపాటు తన స్నేహితులకు షేర్ చేశాడు. అక్కడి నుంచి కోచింగ్ తీసుకుంటున్న పలువురు విద్యార్థులకు అది చేరింది. కేరళలోని ఎంబీబీఎస్ విద్యార్థికి అతడి స్నేహితుడు ఈ గెస్ పేపర్‌ను అందించాడు. అక్కడి నుంచి గురుగ్రామ్‌లోని ఓ వ్యక్తి ద్వారా రాజస్థాన్‌కు చేరింది. 'గెస్ పేపర్' గురించి స్థానిక పోలీసులకు దానిని అందుకున్న సికార్‌లోని హాస్టల్ ఓనరే ఉప్పందించినట్లు రాజస్థాన్ ప్రత్యేక ఆపరేషన్స్ గ్రూప్ (ఎస్‌వోజీ) ఐజీ అజయ్ పాల్ లాంబా తెలిపారు. విద్యార్థుల మధ్య క్వశ్చన్ బ్యాంక్ పేరుతో అది సర్కులేట్ అవుతోందని అతడు పోలీసులకు చెప్పినట్లు వెల్లడించారు.

నాసిక్ నుంచి బయటకు!

మహారాష్ట్రలోని నాసిక్‌లో ప్రశ్నపత్రం ప్రింటైంది. అక్కడి నుంచే ఇది లీకైనట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రశ్నపత్రం లీక్‌కు సంబంధించి పుణెలో ఒక మహిళను పోలీసులు అదుపులోకి తీసుకుని సీబీఐకి అప్పగించారు. ఢిల్లీలోని ఎన్‌టీఏ ప్రధాన కార్యాలయాన్ని బుధవారం సీబీఐ బృందం సందర్శించింది. నీట్‌యూజీకి సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకుంది.

నిందితుడు భాజపా నేతే: గహ్లోత్

నీట్‌యూజీ ప్రశ్నపత్రం లీక్ కేసులో అరెస్టయిన ఓ నిందితుడు భాజపా నేతేనని రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత అశోక్ గహ్లోత్ ఆరోపించారు. అతడి పేరు దినేశ్ బివాల్ అని, అతడు భాజపా యువ మోర్చా జైపుర్ గ్రామీణ కార్యదర్శిగా పని చేస్తున్నాడని తెలిపారు. ఈ ఆరోపణలను భాజపా నేత ముఖేశ్ దధీచ్ ఖండించారు. మరోవైపు తన కుమారుడు స్థానిక ఎమ్మెల్యేకు అత్యంత సన్నిహితుడని, పోలీసులు అదుపులోకి తీసుకున్న తర్వాత ఎమ్మెల్యేతో మాట్లాడానని దినేశ్ తల్లి ప్రభు దేవి వెల్లడించారు. ఈ కేసులో తన భర్త లేడని, తాను తమ కుమారుడి నీట్ సన్నద్ధత కోసం సికార్‌లో ఉంటున్నానని దినేశ్ భార్య రజని తెలిపారు.

సుప్రీంలో పిటిషన్

నీట్‌యూజీ నిర్వహణలో వ్యవస్థాపరమైన వైఫల్యం చోటుచేసుకుందని, ఈ పరీక్ష వ్యవస్థలో సమూల మార్పులకు ఆదేశించాలని కోరుతూ ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ (ఎఫ్ఏఐఎంఏ) బుధవారం సుప్రీం కోర్టును ఆశ్రయించింది.

కొనసాగిన ఆందోళనలు...

నీట్‌యూజీ ప్రశ్నపత్రం లీక్‌కు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండు చేస్తూ బుధవారం దిల్లీలోని ఆయన ఇంటి ఎదుట ఎన్ఎస్‌యూఐ ఆందోళన నిర్వహించింది. లక్షల మంది ఆశలను లీక్ వమ్ము చేసిందని ఎన్ఎస్‌యూఐ జాతీయ అధ్యక్షుడు వినోద్ ఝూఖడ్ వ్యాఖ్యానించారు. ఎన్‌టీఏ కార్యాలయం ఎదుట ఏబీవీపీ కార్యకర్తలు ఆందోళన నిర్వహించారు.

డబుల్ ఇంజిన్ సర్కారు రాష్ట్రాల్లోనే నీట్ లీకేజీలు

ఈకబురు, డబుల్ ఇంజిన్ సర్కారు అని చెప్పుకొనే భాజపా పాలిత రాజస్థాన్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లోనే జాతీయ అర్హత పరీక్ష (నీట్) ప్రశ్నపత్రాలు లీక్ అయ్యాయని రెవెన్యూ, గృహనిర్మాణశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. లీకులకు పాల్పడిన నిందితులు ఎంతటి వారైనా కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని జీళ్లచెర్వులో బుధవారం ప్రజాదర్బార్ కార్యక్రమంలో పొంగులేటి మాట్లాడారు. నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ కారణంగా దేశవ్యాప్తంగా 23 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మారిందన్నారు. మన రాష్ట్రంలోనూ 70వేల మంది రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో భారాస ప్రభుత్వమూ గ్రూప్ పరీక్షల ప్రశ్నపత్రాలను లీక్ చేసిన ఘనతను సొంతం చేసుకుందన్నారు. నాటి మంత్రుల సహకారంతో వారి సహాయకులు ఆ పని చేశారని, 29 మంది నిరుద్యోగుల చావుకు కారణమయ్యారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందే తడవుగా.. సమర్థుల నేతృత్వంలో నిస్వార్థంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నియామకాలు చేపట్టి 70వేల మందికి ఉద్యోగాలిచ్చామని పేర్కొన్నారు.

త్వరలోనే పింఛన్ల తీయని కబురు

గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లపాటు కొత్త పింఛన్లు మంజూరు చేయకపోవటంతో రాష్ట్రంలో సామాజిక పింఛన్ల సమస్య తీవ్రమైందని మంత్రి పొంగులేటి ఆక్షేపించారు. ఆసరా నూతన పింఛన్లకు సంబంధించి కొద్దిరోజుల్లోనే తీపికబురు అందనుందని హామీ ఇచ్చారు. వచ్చే నెల 2న ఇందిరమ్మ గృహాల రెండో విడత ప్రక్రియను ఆదిలాబాద్ నుంచి ముఖ్యమంత్రి ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ దివాకర, అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

ఎండలపై కలెక్టర్లు ముందస్తు చర్యలు చేపట్టాలి

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. రానున్న ఆరు రోజుల పాటు పలు జిల్లాల్లో 44 డిగ్రీల సెల్సియస్‌కు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలున్నాయని వాతావరణశాఖ హెచ్చరించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, అధికార యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉంటూ ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ''ఎండలు భగ్గుమంటున్నాయి. ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో కూడిన అకాల వర్షాలు కురిసే పరిస్థితులున్నాయి. ప్రజల ప్రాణాలు, ఆస్తులకు ఎలాంటి నష్టం కలగకుండా అధికారులు చూడాలి. ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాల్లో 44 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి. జగిత్యాల, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో కూడా ఎండల తీవ్రత పెరిగే అవకాశం ఉంది. ప్రజలు అత్యవసరం అయితే తప్ప ఉదయం 8.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు బయటకు రావొద్దు. తాగునీటి సరఫరా, విద్యుత్, వైద్యసేవలు, అంబులెన్స్‌లు, అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి'' అని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

బండి సంజయ్ కుమారుడిపై లుక్ ఔట్ నోటీసులు జారీ చేయాలి

ఈకబురు,,హైదరాబాద్:
కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడిపై పోలీసులు లుక్ ఔట్ నోటీసులు జారీ చేసి విదేశాలకు పారి పోకుండా చర్యలు చేపట్టాలని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బుధవారం బంజారాహిల్స్ లోని టీఆర్ఎస్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడిపై గంభీరమైన ఆరోపణలు వచ్చినప్పటికీ ఆయన ప్రధానితో వేదిక పంచుకోవటం శోచనీయమని అన్నారు. కుటుంబ సభ్యులపై ఆరోపణలు వచ్చినప్పుడు బండి సంజయ్ ఆ మీటింగ్ కు వెళ్లాల్సింది కాదన్నారు. బడాబాబుల పిల్లలు ఏం చేసిన సరే పోలీసులు చర్యలు తీసుకోరన్న అభిప్రాయం ప్రధాని సభతో ప్రజల్లోకి వెళ్లిందన్నారు. నిందితులను దేశం దాటించే అలవాటు బీజేపీకి ఉందని గుర్తు చేశారు. ప్రజ్వల్ రేవణ్ణ కేసులో అది నిరూపితమైందన్నారు. బండి సంజయ్ కుమారుడు దేశం దాటిపోకుండా లుక్ ఔట్ నోటీసులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. కొందరు ట్వీట్స్ చేస్తూ సమస్యను పరిష్కరించినట్లు బిల్డప్ ఇస్తున్నారని.. అలాంటి పార్టీ వాళ్లు తానేందుకు స్పందించలేదని అడ్డగోలుగా కామెంట్లు చేస్తున్నారని మండిపడ్డారు. ఆడపిల్ల విషయం, అందులోనూ మైనర్ విషయంలో స్పందించే ముందు సంయమనం పాటించాలన్నారు. ఈ సమాజం మగపిల్లలను క్షమించినట్లుగా ఆడపిల్లలను క్షమించదని చెప్పారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా అత్యుత్సాహం కారణంగా బాధిత అమ్మాయి ఫోటోలు బయటకు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల ఫోటోలు బయటకు వస్తే వాళ్ల జీవితం నష్టపోయే ప్రమాదం ఉంటుందన్నారు. ఫోటోలు పోస్ట్ చేసిన సోషల్ మీడియా ఎకౌంట్లను గుర్తించి వాళ్లను అరెస్ట్ చేయాలని కవిత డిమాండ్ చేశారు. రాజకీయాల్లోని లేని బండి సంజయ్ కుమారుడి విషయంలో రాజకీయాలను చేయటం తనకు ఇష్టం లేదని బాధితురాలికి న్యాయం జరగాలన్నదే తన అభిమతమన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణకు మరోసారి మొండి చెయ్యి చూపించారని చేశారు. తెలంగాణ పర్యటనలో పాలమూరురంగారెడ్డి ప్రాజెక్ట్ కు జాతీయ హోదా ఇస్తారని భావించిన మనకు పొదుపు సూత్రాలు చెప్పి... ఆంధ్రాకు పైసలు ఇచ్చి వెళ్లిపోయారని మండిపడ్డారు. పాలమూరు ప్రాజెక్ట్ జాతీయ హోదా విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. జాతీయ హోదా గురించి ప్రశ్నించాల్సిన బీఆర్ఎస్ ఎందుకు మౌనంగా ఉందని కవిత ప్రశ్నించారు. ప్రధాని పర్యటనలో తెలంగాణకు ఏం ఇవ్వకపోయినా ప్రధాన ప్రతిపక్షం ఎందుకు స్పందించలేదో చెప్పాలన్నారు.

తెలంగాణపై మళ్లీ అదే వివక్ష

తెలంగాణ పర్యటనకు వచ్చిన ప్రధాని మోడీ మరోసారి రాష్ట్రం పై వివక్ష చూపారని కవిత అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ కు జాతీయ హోదా సహా మహిళ బిల్లు, జన గణనలో కుల గణన గురించి మాట్లాడతారని భావించినప్పటికీ వాటి గురించి ఒక్క మాట మాట్లాడలేదన్నారు. దేశంలో 16 రాష్ట్రాల్లో ప్రాజెక్ట్ లకు జాతీయ హోదా ఇచ్చి తెలంగాణకు ఎందుకు ఇవ్వరంటూ ప్రశ్నించారు. పాలమూరురంగారెడ్డి కి జాతీయ హోదా ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. దీనిపై తాము పోరాటం చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. అదే విధంగా బీసీ రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం పంపించిన బిల్లులకు ఆమోదం తెలుపాలని మరోసారి డిమాండ్ చేశారు. జనగణనలో కుల గణన కాలంతో పాటు సబ్ క్యాస్ట్, ప్రజల సామాజిక స్థితిగతులు తెలుసుకునేలా వివరాలు పొందుపర్చాలని కేంద్రాన్ని కవిత కోరారు. మహిళ బిల్లులో ఓబీసీ మహిళల సబ్ కోటా ఉండాల్సిందేన్నారు.

మీ గురువును చూసి నేర్చుకో

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ కు జాతీయ హోదా విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ కవిత మండిపడ్డారు. నీళ్ల విషయంలో మనకు అన్యాయం జరుగుతుంటే ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. పాలమూరురంగారెడ్డి కి జాతీయ హోదా కోసం ప్రధాని మోడీకి లేఖ రాయాలని రేవంత్ ను కోరారు. ఒక వైపు పోలవరం పూర్తి చేసేందుకు చంద్రబాబు నాయుడు కృషి చేస్తుంటే...రేవంత్ రెడ్డి మాత్రం పాలమూరు ప్రాజెక్ట్ ను ఎందుకు పట్టించుకోవటం లేదో చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటి వరకు కూడా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ విషయంలో ఒక్క రివ్యూ కూడా చేయలేదని కవిత విమర్శించారు. మాట్లాడితే నల్లమల్ల బిడ్డను అని చెప్పుకునే రేవంత్ రెడ్డికి పాలమూరు రంగారెడ్డి విషయంలో చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. పోలవరం పూర్తి చేసేందుకు కృషి చేస్తున్న మీ గురువు చంద్రబాబు నాయుడిని చూసైన నేర్చుకో అంటూ రేవంత్ కు సూచించారు. పాలమూరు రంగారెడ్డి లాంటి పరిస్థితే ఉన్న అప్పర్ భద్రకు కూడా జాతీయ హోదా ఇచ్చారని కవిత గుర్తు చేశారు. కేంద్రం పై ఒత్తిడి పెంచి జాతీయ హోదా వచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ప్రధాని మోదీ తెలంగాణకు వచ్చిన సందర్భంలో జాతీయ హోదా గురించి బీఆర్ఎస్ ఒక్క మాట కూడా ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు.

సాగు యోగ్యమయ్యే ప్రతి గుంట భూమికి నీళ్లిస్తాం

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందే నీళ్ల కోసమని కవిత చెప్పారు. కానీ ఇప్పటికి కూడా మనం గోదావరి లో మన వాటాలో పావు శాతం, కృష్ణాలో అరశాతం కూడా వాడుకోవటం లేదని చెప్పారు. ఆంధ్రాలో మాత్రం వాళ్ల వాటాకు మించి నీళ్లు వాడుకునేలా ఏర్పాట్లు చేసుకున్నారన్నారు. వారితో పోల్చుకుంటే మనం ఎంతో వెనుకబడి ఉన్నామని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో రూ.1.89 లక్షల కోట్లు ఖర్చు కాగా ఇప్పుడు కాంగ్రెస్ కూడా పెద్ద ఎత్తున డబ్బు ఖర్చు చేస్తుందని కానీ నీళ్లు మాత్రం వాడుకునే సిస్టమ్ చేయలేకపోయారని మండిపడ్డారు. తాము అధికారంలోకి వచ్చాక తెలంగాణ లో సాగు యోగ్యమైన ప్రతి గుంటకు నీళ్లు ఇస్తామని కవిత చెప్పారు. ఇందుకోసం వాటర్ కమిషన్ ను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి మూడు వేల ఎకరాలకు ఒక లష్కర్ ను నియమిస్తామని చెప్పారు. తెలంగాణలో ఉన్న అన్ని నదులపై వందేళ్లు పటిష్టంగా ఉండేలా గేట్లతో కూడిన చెక్ డ్యామ్ లు కడుతామన్నారు.

జెండా పండుగ పార్టీ నిర్మాణానికి పునాది

ఈ నెల 20 నుంచి చేపట్టబోయే జెండా పండుగ పార్టీ నిర్మాణానికి పునాది అని కవిత అన్నారు. పలు నియోజకవర్గాల్లో జెండా పండుగకు తాను హాజరవుతానని చెప్పారు. జెండా పండుగ నిర్వహణ ఆధారంగా పదవులు ఇస్తామని చెప్పారు. బీసీలకు చట్టసభలు, విద్య, ఉద్యోగాల్లో 50 శాతం రిజర్వేషన్ల కోసం కొట్లాడుతామని చెప్పారు. అన్ని రాష్ట్రాలు తిరిగి

ఈ అంశంపై తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు. ఇక నీట్ పేపర్ లీక్ అయి పరీక్ష రద్దు చేయటంపై కవిత మండిపడ్డారు. పది రూపాయల డైపర్ కూడా లీక్ కావటం లేదని, అలాంటి నీట్ పేపర్ ఎలా లీక్ అవుతుందని ప్రశ్నించారు. దేశ భవిష్యత్ అయిన విద్యార్థులను ఇబ్బంది పెట్టేలా కేంద్రం చర్యలు ఉన్నాయని విమర్శించారు. ఇంత టెక్నాలజీ వచ్చిన తర్వాత కూడా పేపర్ లీక్ కాకుండా చర్యలు తీసుకోలేరా అని ప్రశ్నించారు.

రైల్వే కోర్టుకు హాజరైన కల్వకుంట్ల కవిత

నాంపల్లి : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డిలో రైల్ రోకో చేసిన కేసులో తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) చీఫ్ కల్వకుంట్ల కవిత బుధవారం రైల్వే కోర్టుకు హాజరయ్యారు. నాంపల్లిలోని మనోరంజన్ కాంప్లెక్స్ లో గల సికింద్రాబాద్ సెకండ్ జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు మేజిస్ట్రేట్ సమన్లు జారీ చేయడంతో వ్యక్తిగతంగా హాజరయ్యారు. కేసు తదుపరి విచారణ జూలై 17న నిర్వహిస్తామని మేజిస్ట్రేట్ ప్రకటించారు. బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ 2025 నవంబర్ 28న కామారెడ్డిలో టీఆర్ఎస్ నాయకులు రైల్ రోకో చేశారు. ఈ ఆందోళనపై రైల్వే పోలీసులు కల్వకుంట్ల కవితతో పాటు 12 మందిపై కేసు నమోదు చేశారు. మనోరంజన్ రైల్వే కోర్టు విచారణ అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు ఉద్యమం కొనసాగిస్తామన్నారు. కేసులకు, విచారణలకు భయపడేది లేదన్నారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం అవసరమైతే నిరవధిక రైల్ రోకో చేసేందుకు కూడా సిద్ధమని తేల్చిచెప్పారు.

విచారణకు రాని భగీరథ్

ఈకబురు, హైదరాబాద్: పోక్సో కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్.. బుధవారం పోలీసు విచారణకు గైర్హాజరయ్యాడు. పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో విచారణకు భగీరథ్‌ను తీసుకురావాలంటూ మంగళవారం అతని మేనమామకు పోలీసులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే తనకు రెండు రోజులు సమయం కావాలంటూ భగీరథ్.. పేట్ బషీరాబాద్ పోలీసులకు ఈమెయిల్ చేశాడు. తనపై వచ్చిన ఆరోపణలు తప్పు అని నిరూపించుకునే ఆధారాలతో 15న విచారణకు హాజరవుతానని పేర్కొన్నాడు. అయితే ఈమెయిల్‌ను తాము పరిగణనలోకి తీసుకోబోమని కేసు పర్యవేక్షణాధికారిగా వ్యవహరిస్తున్న డీసీపీ రితిరాజ్ తెలిపారు. భగీరథ్‌ను పట్టుకోవడానికి ఐదు పోలీస్ బృందాలను రంగంలోకి దింపామన్నారు. రెండు బృందాలు ఢిల్లీలో, రెండు హైదరాబాద్‌లో, ఒక బృందం కరీంనగర్‌లో గాలిస్తున్నాయని ఏసీపీ శంకర్‌రెడ్డి వెల్లడించారు. కాగా, భగీరథ్ విచారణకు రాకపోవడాన్ని పోలీసు శాఖ తీవ్రంగా పరిగణిస్తోంది. అదే సమయంలో రెండు రోజుల సమయం కోరుతూ తమకు చేసిన ఈమెయిల్‌ను సోషల్‌మీడియాలో భగీరథ్ ప్రచారం చేసుకోవడాన్ని పోలీసులు తప్పుడుతున్నారు. మరోవైపు బాధిత బాలిక వయసు విషయంలో తమకు అనుమానాలు ఉన్నాయని భగీరథ్ న్యాయవాది పంపిన నోటీసుకు జవాబిచ్చేందుకు పోలీసులు సన్నద్ధమయ్యారు.

బాలికకు రెండు బర్త్ సర్టిఫికెట్లు

బాధిత బాలిక వయసుకు సంబంధించి కుటుంబసభ్యులు రెండు బర్త్ సర్టిఫికెట్లను చూపిస్తున్నారని, ఆధార్ కార్డులు రెండు వేర్వేరు పేర్లతో ఉన్నాయని పోలీసులు చెబుతున్నారు. ఇలా రెండు ఎందుకు తీసుకోవాల్సి వచ్చిందనే విషయాలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందుకోసం బాలిక జన్మించిన హైదరాబాద్‌లోని ఆస్పత్రికి లేఖ రాశారు. దీంతోపాటు తనపై లైంగికదాడి యత్నం జరిగిందని బాధితురాలు పేర్కొన్న మూడు ప్రదేశాల్లో రెండు చోట్ల గురువారం సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేపడుతామని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. మైనర్ బాలికకు సంబంధించిన పోక్సో కేసులో మీడియా ట్రయల్స్ నిర్వహించడం దర్యాప్తును సంక్లిష్టం చేస్తుందన్నారు. నిష్పక్షపాతంగా ఆధారాలు సేకరిస్తున్నామని, హైకోర్టులో కౌంటర్ దాఖలు చేస్తున్నామని తెలిపారు. బాధిత బాలిక వాంగ్మూలం ఆధారంగా ఇప్పటికే కొన్ని సెక్షన్లను అదనంగా జోడించామని, దర్యాప్తులో మరికొన్ని సెక్షన్లు జోడించే అవకాశాలను తోసిపుచ్చలేమని అంటున్నారు. కాగా, ఈ కేసులో మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ భగీరథ్ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం విచారణ జరగనుంది.

బండి భగీరథ్‌పై పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేయాలని టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత కోరారు. అతడు విదేశాలకు పారిపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తన కుమారుడిపై గంభీరైన ఆరోపణలు వచ్చినా కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రధానితో వేదిక పంచుకోవడం శోచనీయమన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా అత్యుత్సాహం కారణంగా బాధిత అమ్మాయి ఫొటోలు బయటకు వచ్చాయన్నారు. రాజకీయాల్లోని లేని బండి సంజయ్ కుమారుడి విషయంలో రాజకీయాలు చేయడం తనకు ఇష్టంలేదని, కానీ.. బాధితురాలికి న్యాయం జరగాలన్నదే తన అభిమత

మని తెలిపారు.గీరథ్ కేసులో బాధితురాలికి కాంగ్రెస్ అండగా ఉంటుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ అన్నారు. పోక్సో చట్టాన్ని తీసుకువచ్చిందే కాంగ్రెస్ అని గుర్తు చేశారు. కేసు నుంచి భగీరథ్‌ను తప్పించాల్సిన అవసరం తమకు లేదని స్పష్టం చేశారు. కాగా, ఇంటి దీపాన్ని చక్కదిద్దుకోలేని సంజయ్.. ఇక దేశాన్ని ఏం ఉద్ధరిస్తాడని టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్‌రెడ్డి ప్రశ్నించారు.బండి భగీరథ్ కేసుకు సంబంధించి బాధిత కుటుంబాన్ని బుధవారం కాంగ్రెస్ మహిళా నేతలు ఎమ్మెల్యే పద్మావతీరెడ్డి, మహిళా కమిషన్ మాజీ చైర్మన్ నేరెళ్ల శారద, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ కలిశారు. వారిని ఓదార్చి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వివరాలను టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్‌కు నివేదించారు. దోషులపై చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు, బాధితురాలికి న్యాయం చేసేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నిస్తుందని తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ వారికి అండగా ఉంటుందన్నారు. కాగా, కేంద్రమంత్రి కొడుకైనా, ఇంకెవరైనా.. తప్పుచేస్తే శిక్ష అనుభవించాల్సిందేనని మంత్రి సీతక్క అన్నారు. భగీరథ్‌పై ఫిర్యాదు రాగానే పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారని, మహిళా అధికారితో విచారణకు సీఎం ఆదేశించారని గుర్తు చేశారు.కేంద్రమంత్రి కుమారుడిపై పోక్సో కేసు నమోదు చేసి వారం గడిచినా అరెస్ట్ చేయకపోవడాన్ని నిరసిస్తూ పీవోడబ్ల్యూ, పీడీఎస్‌యూ, ఐఎఫ్‌టీయూ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం పేట్ బషీరాబాద్ పీఎస్ ముందు ఆందోళన చేపట్టారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని మేడ్చల్ పీడీఎస్‌కు తరలించారు. ఈ సందర్భంగా పీవోడబ్ల్యూ జాతీయనాయకురాళ్లు బి.సంధ్య, జి.ఝాన్సీ, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అనురాధ మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి తన స్నేహితుడి కుమారుడిని కేసు నుంచి బయట పడేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నిందితుణ్ని తక్షణమే చట్టప్రకారం శిక్షించకపోతే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మరోవైపు మహిళా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం లోయర్ ట్యాంక్‌బండ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. భగీరథ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని సీపీఎం ఆధ్వర్యంలో చార్మినార్ బస్టాండ్ వద్ద ఆందోళన చేపట్టారు. మరోవైపు పోక్సో కేసు నిందితుడు బండి భగీరథ్ పరారీలో ఉన్నాడని, అతడు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలంటూ ఇందిరాపార్కు చౌరస్తా, అశోక్‌నగర్ చౌరస్తా ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లలో గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం బండి సంజయ్, భగీరథ్ ఫొటోలతో కూడిన పోస్టర్లను అంటించారు.

పొదుపు మంత్రంతోనే ఆర్థిక స్థిరత్వం

. ఇంటి నుంచే ప్రపంచం మొత్తం పనిచేసే పరిస్థితి వస్తుంది. దీనిని ప్రోత్సహించాలి. ప్రభుత్వంలోనూ ఈ తరహా విధానాన్ని అమలు చేసే పరిస్థితులు వస్తాయి. దేశం మొత్తం దుబారాను తగ్గించాలి. పెద్ద పెద్ద కాన్వాయ్ వాహనాల్లో వెళ్లటం అందరికీ చాలా పెద్ద ఫ్యాషన్‌గా మారింది. కాన్వాయ్ వాహనాల సంఖ్య తగ్గించి ప్రజా ప్రతినిధులు ఆదర్శంగా నిలవాలి. సెక్యూరిటీని కూడా కుదించుకోవాలి. విదేశీ పర్యటనలు తగ్గించుకోవాలన్న ప్రధాని సూచనలను పాటిద్దాం. బంగారం కొనడాన్ని కూడా తగ్గించాలని ప్రధాని చెప్పారు. దీనిపైనా ప్రజలు ఆలోచన చేయాలి. మన దేశంలో, రాష్ట్రంలోనూ మంచి పర్యాటక ప్రాంతాలున్నాయి. ప్రజలు విదేశాలకు వెళ్లడం కంటే స్వదేశంలో పర్యాటక ప్రాంతాలకు వెళ్లాలి. సెలవు వస్తే విదేశాలకు వెళ్తున్నారు. అంతకంటే మంచి ప్రదేశాలు మన దేశంలో ఉన్నాయి. మన రాష్ట్రంలో అరకు, పాపికొండలు, గండికోట వంటి ప్రదేశాలు ఉన్నాయి. గోవాను మించిన టూరిజం కేంద్రంగా సూర్యలంక మారుతుంది. నాదేశంనా బాధ్యత అనే ఆలోచన ప్రజలంతా చేయాలి'. అని సీఎం సూచించారు.

విద్య, వైద్యంలో తిరుగులేని స్థానం

పరిశ్రమలకు, సంస్థల ఏర్పాటుకు అనుమతులన్నీ ఆటోపైలట్ మోడ్‌లో ఇచ్చే బాధ్యత తమదని, నిర్మాణాలు పూర్తి చేసి కార్యకలాపాలు ప్రారంభించే బాధ్యత పారిశ్రామిక వేత్తలదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విద్య, వైద్యంలో ఆంధ్రప్రదేశ్ తిరుగు లేని స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. ప్రపంచంలోని ప్రతీ ముగ్గురు డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బందిలో ఒకరు అమరావతి నుంచే తయారుకావాలన్నారు. అమరావతిలోని నిడమర్రులో బొల్లినేని ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్కిల్, ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ శంకుస్థాపన అనంతరం ప్రసంగించారు.

వచ్చే ఏడాది ఇదే రోజున ప్రారంభం కావాలి

సంస్థలకు శంకుస్థాపనలతో పాటు వేగంగానూ ప్రారంభోత్సవాలు కావాలి. 2027లో ఇదే రోజున అమరావతిలో కిమ్స్ ఆస్పత్రి ప్రారంభం కావాలి. ప్రజలకు సేవ చేసేందుకు భాస్కరరావు కిమ్స్ ఏర్పాటు చేశారు. చిన్న స్థాయిలో ప్రారంభమైన కిమ్స్ ఆస్పత్రి ఇప్పుడు విస్తరించి 30 వేల కోట్ల ఆస్తిగా మారింది. ఎంట్రప్రెన్యూర్‌గా మారితేనే దేశానికి, రాష్ట్రానికి సంపద సృష్టికి అవకాశం ఉంటుంది. అమరావతి అభివృద్ధి కావాలంటే చాలా మంది పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలి. గతంలో హైదరాబాద్‌లో చాలా తక్కువ ఆస్పత్రులు హోటళ్లు మాత్రమే ఉండేవి. సీఐఐ సదస్సులు పెట్టేందుకు కనీసం కన్వెన్షన్ సెంటర్లు కూడా ఉండేవి కావు. నాడు తీసుకున్న అభివృద్ధి చర్యలతో ఇప్పుడు దేశానికే మెడికల్ హబ్‌గా హైదరాబాద్ తయారైంది.

యువతకు లక్ష ఉద్యోగాల కల్పన

'అమరావతి అభివృద్ధిలో భాగస్వామి అయ్యేందుకు ముందుకొచ్చిన బైసర్‌ను, కిమ్స్ ఎండీ డాక్టర్ భాస్కర్‌రావును అభినందిస్తున్నాను. విద్య, వైద్యంలో తిరుగులేని స్థాయిలో ఉండేలా 25 కిమ్స్ ఏర్పాటు వుతోంది. మెడికల్ కాలేజీ, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి లక్ష మందికి నైపుణ్యం అందించేలా సంస్థ ఎదగనుంది. 500 పడకలతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం జరుగుతోంది. 250 మెడికల్ సీట్లు, 1,000 నాన్ మెడికల్ సీట్లు, మరో 1,000 మంది ట్రైనీలు తయారుకావాలి. డెంటల్, ఫిజియోథెరపీ వంటి సుమారు 5,000 మందిని నియమించుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా వైద్యులతో పాటు నర్సులు, పారామెడికల్ సిబ్బంది టెక్నీషియన్లు చాలా అవసరం ఉంది. డాక్టర్లు కూడా ఏఐ నేర్చుకోవాల్సిన అవసరం ఏర్పడింది'. అని సీఎం చంద్రబాబు అన్నారు.

23 నెలల క్రితం రాష్ట్రంలో విధ్వంసం

గత ప్రభుత్వంలో ఐదేళ్ల పాటు రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. అలాంటి అరాచక పాలన నా జీవితంలో చూడలేదు. నేను పిల్లల భవిష్యత్ మాత్రమే చూస్తాను. యువతకు ఉద్యోగాలు ఇవ్వాలనేది నా ఆలోచన. ఇటీవలే గూగుల్ డేటా సెంటర్‌కు భూమి పూజ చేసుకున్నాం. 2028 ఆగస్ట్ కి ముందే నిర్మాణం పూర్తి చేసి ఆపరేషన్ ప్రారంభించాలని సూచించాను. ఆర్సెలార్ మిట్టల్ ప్లాంట్ కూడా శంకుస్థాపన చేశాం. 2028 డిసెంబర్‌కు ఫేజ్ 1 సిద్ధం అవుతుంది.

దేశంలోనే తొలి క్వాంటమ్ హబ్‌గా ఏపీ

అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ రాబోతోంది. ఐబీఎమ్, టీసీఎస్, ఎల్ అండ్ టీ పనులు ప్రారంభించాయి. డిసెంబర్ నాటికి మన దేశంలో మొదటి క్వాంటమ్ కంప్యూటర్‌కి చిరునామాగా ఏపీ తయారవుతుంది. రెండేళ్లలో ప్రపంచానికి క్వాంటమ్ కంప్యూటర్లు మన అమరావతి నుంచి సరఫరా చేస్తాం. ఇప్పటికే ఓ క్వాంటం రిఫరెన్సు ఫెసిలిటీ అమరావతిలో ఏర్పాటయ్యింది. త్వరలో 133 క్యూబిట్ సామర్థ్యంతో క్వాంటం కంప్యూటర్ సిద్ధం అవుతుంది. ఇరాన్‌అమెరికా యుద్ధంతో మన దేశంలో అనేక సమస్యలు వచ్చాయి. పెట్రోలు, గ్యాస్, డీజిల్ కొరత ఏర్పడింది. ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అయ్యే పరిస్థితి వచ్చింది. విదేశాలపై ఆధార పడకుండా గ్రీన్ ఎనర్జీని ఇక్కడే ఉత్పత్తి చేసుకునేలా కార్యాచరణ చేపట్టాం. ప్రతీ పొలంలో, ప్రతీ ఇంటి పైనా సోలార్ రూఫ్ టాప్ లాంటి విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలి. గత పాలకులు ప్రజలపై 32 వేల కోట్ల విద్యుత్ భారం వేశారు. ఇప్పుడు విద్యుత్ కొనుగోలు వ్యయం

గచ్చిబౌలిలో ఘోరం

ఈకబురు, గచ్చిబౌలి :
గచ్చిబౌలి గౌలిదొడ్డిలోని మహిళా పీజీలో విషాదం చోటుచేసుకుంది.. లిఫ్ట్ గ్రిల్‌లో దుస్తులు ఇరుక్కోవడంతో ఐదేళ్ల చిన్నారి మృతి చెందింది.. మధ్యాహ్నం డయల్ 100కు సమాచారం అందడంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు.. జార్ఖండ్‌కు చెందిన చిన్నారి తన తాతమ్మలతో కలిసి అక్కడే నివాసం ఉంటుండేది.. లిఫ్ట్‌లో పై అంతస్తుకు వెళ్లి తిరిగి కిందికి వస్తుండగా ప్రమాదం జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.. ఘటనలో చిన్నారి తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నికార్సైన కాంగ్రెస్ లీడర్ రేవంత్ రెడ్డి

ఈకబురు,,హైద్రాబాద్ మే 13 ;
రేవంత్ రెడ్డి నికార్సైన కాంగ్రెస్ లీడర్ రేవంత్ మా కాంగ్రెస్ ముఖ్యమంత్రి మోదీని ప్రధాన మంత్రిగా మాత్రమే చూస్తాం బండి సంజయ్ కొడుకు కేసులో ఎలాంటి జాప్యం లేదు పోక్సో చట్టం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ బండి సంజయ్ కొడుకుని తప్పించే అవసరం మాకు లేదుచట్ట ప్రకారం చర్యలు ఉంటాయిఆ అమ్మాయి కి న్యాయంజరుగుతుంది.కాంగ్రెస్పార్టీ,ప్రభుత్వం అండగా ఉంటుంది. బండి సంజయ్ కొడుకు అప్స్కండింగ్ అయ్యాడని పోస్టర్ ఎవరు వేశారో తెలియదు..ఎవరు తీసివేశారో తెలియదు. ప్రజలు ప్రతిపక్ష పాత్ర కేసీఆర్ కి ఇచ్చారు..కానీ ఆయన ఫామ్ హౌజ్ కి పరిమితం అయ్యారు. మునుపెన్నడు లేని విధంగా రాష్ట్రం లో పంటలు పండాయి.. అందుకే కొంత ఆలస్యం అయ్యింది... బీజేపీ కేంద్ర ప్రభుత్వం బెంగాల్ తరహాలో ఇక్కడ కూడా సెక్యులర్ ఓట్లు తొలగించాలని చూస్తున్నారు.బాధితురాలికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది మోదీ మన్మోహన్‌తో కలిసి రాలేదు బీజేపీ ఎంపీలకు సోయి లేదు మోదీ ఏదో ఇస్తాడని అనుకుంటే ఏమీ ఇవ్వలేదు ప్రధాని వచ్చినప్పుడు తెలంగాణకు కావాల్సింది అడగరా తెలంగాణ ఉద్యమ కారులనుమేము గౌరవిస్తున్నాము.. మేము ప్రతిపక్ష నేతనుగౌరవిస్తున్నాము..ఆనాడు దళితుడు భట్టి ప్రతిపక్ష నేతగా ఉంటే కేసీఆర్ ఓర్చుకోలేక పోయారు.. మా ఎమ్మెల్యేలను కొనుగోలు చేశారు రాష్ట్రం లో బీజేపీ వీక్ గా ఉందన్న విషయం మోడీ కి అర్థం అయ్యింది అందుకే తెలంగాణ కు వచ్చినట్టు మాకు అర్థం అవుతుంది. దేశంలోకమ్యూనిస్ట్ లేరని అనుకుంటే తప్పు..ఇప్పటినే కమ్యూనిస్ట్ లు సజీవంగా ఉన్నారు.పొదుపు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంధిప్రజలు పొదుపు చేస్తారు. కేంద్ర ప్రభుత్వమే పొదుపు చేయాలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ను మేం అగౌరవపరచలేదుప్రస్తుత సీఎం రేవంత్ పై కేటీఆర్ భాష చెత్తగా ఉంది బీఆర్ఎస్ సోషల్ మీడియాలో ఇష్టమున్నట్టు మాట్లాడుతున్నారు సంపన్నులు బంగారం కొంటారు. బీదవాళ్ళు పెళ్లి సమయంలోనే బంగారం కొంటారుక మ్యూనిస్టులు అయిపోయారు అనుకుంటే పొరపాటేటీడీపీ, బీజేపీ, జనసేన కలిసి తెలంగాణలో పోటీ చేసినా ఇబ్బంది లేదుమూడు పార్టీలు కలిసి పోటీ చేసినా ముప్పై శాతం దాటదన్నారు.మంత్రి పదవి కంటే పీసీసీ చీఫ్ గా సంతోషంగా, గర్వంగా ఉన్నానన్నారు.12 ఏండ్ల నుండి పొదుపు గురించి మోదీ ఎందుకు మాట్లాడలేదుక్రూడ్ ఆయిల్ ధర సగం తగ్గితే పెట్రోల్ ధర సగం పెంచారు

హిందూ మతం ఓ జీవన విధానం: సుప్రీంకోర్టు

ఈకబురు,ఢిల్లీ :
ఆలయాలు, ప్రార్థనా మందిరాల్లో మహిళల ప్రవేశాలకు సంబంధించి దాఖలైన పిటిషన్‌పై విచారణలో భాగంగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. హిందూ మతం ఓ జీవన విధానమని..ఓ వ్యక్తి తన విశ్వాసాన్ని నిరూపించుకోవడానికి ఆలయానికి వెళ్లడం, ఆచారాలను పాటించడం తప్పనిసరేం కాదని పేర్కొంది. ఆలయాలకు వెళ్లకపోయినా.. ఇంట్లో దీపం వెలిగించుకున్నా అది హిందూయిజంపై విశ్వాసాన్ని సూచిస్తుందని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని తొమ్మిది మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం అభిప్రాయం వ్యక్తం చేసింది. ప్రతి మత ఆచారాన్ని.. మత సంబంధిత విషయాలను న్యాయస్థానం ముందు ప్రశ్నించడం ప్రారంభిస్తే.. వందలాది పిటిషన్లు వస్తాయని రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది.

బండి సంజయ్ నీతులు కొడుకు దగ్గర పనిచేయవా.. కేటీఆర్!

ఈకబురు, హైదరాబాద్ :
కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్(KTR) తీవ్ర విమర్శలు చేశారు. ఒకే దేశంఒకే పన్ను, ఒకే దేశంఒకే ఎన్నిక అంటూ దేశవ్యాప్తంగా ఏకరీతి విధానాలను కోరుతున్న బీజేపీ.. తమ వారి విషయంలో మాత్రం ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోందని మండిపడ్డారు. బుధవారం ఎక్స్ వేదికగా మండిపడ్డారు. పోక్సో చట్టం ఒక్కటే అయినప్పటికీ కేంద్ర మంత్రుల పిల్లలకు ఒక న్యాయం..సామాన్యులకు మరో న్యాయం అమలు చేయడంపై మండిపడ్డారు. బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసును నీరుగార్చేందుకు పోలీసులు తొలుత ఇతర సెక్షన్లను పెట్టడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

మహిళలపై నేరాల్లో అగ్రస్థానం

తెలంగాణలో ఆడబిడ్డలపై నేరాలు పెరగడంపై కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభు

త్వంలో రాష్ట్రం.. మహిళలపై నేరాల్లో దేశంలోనే అగ్రస్థానానికి చేరిందని ఆరోపించారు. తెలంగాణ మహిళలపై నేరాల రేటులో దేశంలోనే మొట్టమొదటి స్థానంలో నిలిచిందని, సైబర్ నేరాలు కూడా భారీగానే పెరిగాయని విమర్శించారు. దేశంలోని ముఖ్యమంత్రుల్లో అత్యధిక క్రిమినల్ కేసులు ఉన్న తెలంగాణ సీఎం అని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) ఇచ్చిన నివేదికను ప్రస్తావించారు. సైబర్ నేరాల్లో కూడా టాప్‌లో ఉందని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. వెల్‌డన్ రాహుల్ గాంధీ.. నిజంగానే తెలంగాణ రైజింగ్ అంటూ కాంగ్రెస్ నాయకత్వాన్ని వ్యంగ్యంగా అభినందించారు.

ప్రభుత్వ రంగ బ్యాంకులు బంగారు గుడ్లు పెడుతున్నాయ్

2025-–26 లాభం రూ.1.98 లక్షల కోట్లు, జీవనకాల గరిష్ఠమిది

ప్రభుత్వ రంగ బ్యాంకు (పీఎస్‌బీ)లు వరుసగా నాలుగో ఆర్థిక సంవత్సరాన్నీ లాభాల్లో ముగించాయి. 202526లో మొత్తం రూ.1.98 లక్షల కోట్ల నికర లాభాన్ని నమోదు చేశాయి. ఇది జీవన కాల గరిష్ఠమని ఆర్థిక శాఖ తెలిపింది. ఆస్తుల నాణ్యత మెరుగవ్వడం, రుణాల మంజూరులో వృద్ధి, అధిక ఆదాయం లాంటివి పీఎస్‌బీల లాభదాయకతకు తోడ్పడినట్లు వెల్లడించింది. 202526పీఎస్‌బీల నిర్వహణ లాభం రూ.3.21 లక్షల కోట్లకు చేరగా.. 202425తో పోలిస్తే నికర లాభం 11.1% పెరిగి రూ.1.98 లక్షల కోట్లుగా నమోదైంది. మొత్తం వ్యాపారం 12.8% వృద్ధితో రూ.283.30 లక్షల కోట్లకు చేరింది. డిపాజిట్లు 10.6% అధికమై రూ.156.3 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. పీఎస్‌బీలపై డిపాజిట్‌దార్ల విశ్వాసాన్ని ఈ గణాంకాలు ప్రతిబింబిస్తున్నాయని ఆర్థిక శాఖ తెలిపింది. స్థూల రుణాలు 15.7% పెరిగి రూ.127 లక్షల కోట్లకు చేరాయి. ఆర్థిక వ్యవస్థలో వివిధ రంగాల వ్యాప్తంగా రుణాలకు గిరాకీ కొనసాగుతోందన్న విషయాన్ని ఇది తెలియజేస్తోంది. 202526లో స్థూల నిరర్థక ఆస్తుల (జీఎన్‌పీఏ) నిష్పత్తి 1.93 శాతానికి, నికర ఎన్‌పీఏలు 0.39 శాతానికి తగ్గాయి. 202526లో పీఎస్‌బీలకు తాజా మొండి బకాయిలు తగ్గాయి. రైటాఫ్ (రుణాల సాంకేతిక రద్దు) ఖాతాలతో పాటు ఇతర ఖాతాల మొండి బకాయిల వసూలు రూ.86,971 కోట్లుగా నమోదైంది.

బంగారం, వెండిపై దిగుమతి సుంకం పెంపు

పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం బంగారం, వెండి దిగుమతులకు కళ్లెం వేసేందుకు కీలక చర్యలు చేపట్టింది. ఈ రెండు లోహాల దిగుమతులపై సుంకాన్ని 6 నుంచి 15 శాతానికి పెంచుతూ బుధవారం ఆదేశాలు జారీ చేసింది. దీంతో వీటిపై 10% బేసిక్ కస్టమ్స్ డ్యూటీ, 5% అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ సెస్ (ఏఐడీసీ) విధించారు. ప్రస్తుతం రూపాయి విలువ భారీగా పతనమై డాలర్‌తో పోలిస్తే రూ.95.75 వద్దకు చేరిన సమయంలో ప్రభుత్వం ఈ చర్యలకు ఉపక్రమించింది. వాస్తవానికి బంగారం కొనుగోలు నిలిపేయాలని ప్రధాని మోదీ ప్రజలకు విజ్ఞప్తి చేసిన తర్వాత కూడా కస్టమ్స్ డ్యూటీని పెంచడం గమనార్హం. ప్రపంచంలోనే బంగారం అత్యధికంగా దిగుమతి చేసుకొనే రెండో దేశం భారత్ కాగా.. వెండి విషయంలో మొదటి స్థానంలో ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం సుంకాలు పెంచడంతో.. దేశీయ కొనుగోళ్లు డీలా పడే అవకాశాలున్నాయని ఇండియా బులియన్ అండ్ జువెలరీ అసోసియేషన్ కార్యదర్శి సురేంద్ర మెహత అభిప్రాయపడ్డారు.

అత్యధికం ఈ రెండే.....భారతదేశం తన అవసరాలకు కావాల్సిన 85 శాతం ముడి చమురును ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది. బంగారం కూడా భారీగా దిగుమతి అవుతోంది. ఏటా 700800 టన్నుల బంగారం వినియోగిస్తుంటే అందులో దేశీయంగా ఉత్పత్తి అయ్యేది పరిమితమే. అంటే 90 శాతానికి పైగా బంగారం దిగుమతి చేసుకుంటున్నాం. బంగారం, ముడి చమురుకు అమెరికన్ డాలర్లలోనే చెల్లింపులు చేయాలి. అంటే మనం ఎంత ఎక్కువగా ఈ రెండూ దిగుమతి చేసుకుంటే అమేర మన ఖజానాలోని విదేశీ మారకపు నిల్వలు బయటకు వెళ్తాయి. దీనివల్ల అంతర్జాతీయ మార్కెట్లో డాలర్‌కు డిమాండ్ పెరిగి, భారత రూపాయి విలువ పడిపోతుంది.

బంగారంపై అప్పట్లో సుంకం 2 శాతమే.. ఎప్పుడెంత పెంచారు?

భారత ప్రభుత్వం బంగారం, వెండిపై దిగుమతి సుంకాలను భారీగా పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. 6 శాతంగా ఉన్న సుంకాన్ని 15 శాతానికి కేంద్రం చేర్చింది. ఇందులో 10 శాతం ప్రాథమిక కస్టమ్స్ డ్యూటీ (BCD), 5 శాతం అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ సెస్ (AIDC) ఇమిడి ఉన్నాయి. అయితే, ఇలా సుంకాలు పెంచడం, తగ్గించడమూ కొత్తం కాదు. దేశ ఆర్థిక వ్యవస్థపై పడే ప్రభావాలను అరికట్టడం, విదేశీ మారక ద్రవ్య నిల్వలను కాపాడడం కోసం సుంకాలను పెంచుతుంటారు. దేశీయంగా ఆభరణాల పరిశ్రమకు ఊతమివ్వడం, అక్రమ రవాణాను అరికట్టడం కోసం తగ్గించడం నిరంతరం జరిగే ప్రక్రియే.

ఎప్పుడు ఎలా?.... 2012కు ముందు బంగారంపై దిగుమతి సుంకం ఉన్నప్పటికీ దాని విలువతో సంబంధం ఉండేది కాదు. 10 గ్రాములకు రూ.300 చొప్పున సుంకం విధించేవారు. అంతర్జాతీయంగా బంగారం ధరల పెరుగుదల నేపథ్యంలో విలువ ఆధారిత విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. బంగారం విలువలో 2 శాతం కస్టమ్స్ సుంకం విధించారు. దీంతో అప్పట్లో దాదాపు 1 శాతంగా ఉన్న దిగుమతి సుంకం రెట్టింపైంది. బడ్జెట్‌లో దాన్ని 4 శాతానికి చేర్చారు.

2013: రూపాయి విలువ పతనం, విదేశీ మారకం నిల్వలు పడిపోవడం వంటి కారణాలతో బంగారంపై దిగుమతి సుంకాన్ని ప్రభుత్వం అదే ఏడాది వివిధ సందర్భాల్లో మూడు రెట్లు పెంచింది. 2013 జనవరిలో 4 శాతం నుంచి 6 శాతానికి, జూన్‌లో 6 నుంచి 8 శాతానికి, ఆగస్టులో 8 నుంచి 10 శాతానికి పెంచింది.2014-18 మధ్య దాదాపు 10 శాతమే దిగుమతి సుంకం అమల్లో ఉంది. 2019లో మళ్లీ దాన్ని 10 నుంచి 12.5 శాతానికి పెంచారు. 2021 కేంద్ర బడ్జెట్‌లో స్మగ్లింగ్‌ను తగ్గించడానికి 12.5 శాతం నుంచి 10.75 శాతానికి తగ్గించారు.2022లో 10.75 శాతం నుంచి 15 శాతానికి పెంచారు. 2024: దేశీయ ఆభరణాల పరిశ్రమను ప్రోత్సహించడానికి 6 శాతానికి తగ్గించారు. 2026: పశ్చిమసియా రూపంలో ఎదురవుతున్న సవాళ్ల నేపథ్యంలో 6 శాతం నుంచి 15 శాతానికి పెంచారు.

ఇప్పుడెందుకీ పెంపు?.... భారత్ తన అవసరాలకు కావాల్సిన బంగారం కోసం దాదాపు పూర్తిగా దిగుమతులపైనే ఆధారపడుతోంది. దీంతో భారీగా డాలర్లను వెచ్చించాల్సి వస్తోంది. దీనివల్ల కరెంట్ ఖాతా లోటు ఏర్పడుతోంది. దిగుమతులు తగ్గించడం ద్వారా వాణిజ్య లోటును అదుపులో ఉంచాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం ఉన్న ఇరాన్‌అమెరికా ఉద్రిక్తతలు, ముడి చమురు ధర పెరుగుదల నేపథ్యంలో ఆర్థిక స్థిరత్వం కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. దిగుమతి సుంకం పెరగడం వల్ల దేశీయ మార్కెట్లో బంగారం, వెండి ధరలు పెరిగి, పాత బంగారం రీసైక్లింగ్‌కు వస్తుంది. దీనివల్ల దిగుమతులు తగ్గుతాయి. అదే సమయంలో పన్నులు ఎక్కువగా ఉన్నప్పుడు అక్రమ మార్గాల్లో బంగారం దిగుమతి అయ్యే ప్రమాదమూ ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

EPFO రిటైర్మెంట్ ఫండ్స్.. ఇక ఆటో విత్‌డ్రా సదుపాయం

దిల్లీ: ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (EPFO) నగదు ఉపసంహరణ విధానాన్ని మరింత సులభతరం చేయబోతోంది. రిటైర్మెంట్ సమయంలో నిధుల ఉపసంహరణ ప్రక్రియను ఆటోమేట్ చేయనుంది. అంటే పదవీ విరమణ చేసిన కొద్ది రోజులకు సంబంధిత వ్యక్తి బ్యాంకు ఖాతాలోకి ప్రావిడెంట్ ఫండ్ మొత్తాలు జమయ్యేలా చర్యలు తీసుకోబోతోందని ఈపీఎఫ్‌వో ఉన్నత స్థాయి వర్గాలు వెల్లడించాయి.ఈపీఎఫ్‌కు సంబంధించి ప్రస్తుతం పాక్షిక లేదా అడ్వాన్స్ నగదు ఉపసంహరణల విషయంలో రూ.5 లక్షల వరకు ఆటో సెటిల్‌మెంట్ విధానం అమలౌతోంది. క్లెయిమ్ చేసిన సుమారు మూడు రోజుల్లో నిధులు బ్యాంకు ఖాతాల్లో జమవుతున్నాయి. దీన్ని రిటైర్మెంట్ విషయంలోనూ వర్తింపజేయాలని ఈపీఎఫ్‌ఓ నిర్ణయించింది. లేబర్ కోడ్‌ల అంశంపై అసోచామ్ నిర్వహించిన సెమినార్‌లో సెంట్రల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ రమేశ్ కృష్ణమూర్తి ఈ విషయం వెల్లడించారు.ఇప్పటివరకు అడ్వాన్సులకు మాత్రమే పరిమితమైన ఆటో విత్‌డ్రా సదుపాయాన్ని ఫైనల్ సెటిల్‌మెంట్‌కు కూడా త్వరలో వర్తింపజేయనున్నట్లు కృష్ణమూర్తి వెల్లడించారు. అలాగే, ఉద్యోగి ఒక సంస్థ నుంచి మరో సంస్థకు మారేటప్పుడు పీఎఫ్ ఖాతాల ఆటో ట్రాన్స్‌ఫర్ సదుపాయాన్నీ తీసుకురాబోతున్నట్లు చెప్పారు. ఇకపై మాన్యువల్‌గా ఏమీ చేయక్కర్లేదని తెలిపారు. కొత్త లేబర్ కోడ్‌లకు అనుగుణంగా ఈపీఎఫ్ స్కీమ్ 1952, డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ స్కీమ్ 1976, ఎంప్లాయీ పెన్షన్ స్కీమ్ 1995కు సంబంధించిన నిబంధనలనూ త్వరలో రీనోటిఫై చేయనున్నట్లు వివరించారు.

పెట్రోల్, డీజిల్ ధరలపై ఆర్‌బీఐ గవర్నర్ కీలక వ్యాఖ్యలు

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఇలానే కొనసాగితే భారత్‌లో పెట్రోల్, డీజిల్ ధరల పెంపు తప్పకపోవచ్చన్నారు. స్విట్జర్లాండ్‌లో స్విస్ నేషనల్ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (IMF) నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో ఈ మేరకు ఆయన మాట్లాడారు.ఇరాన్ యుద్ధం కారణంగా ముడి చమురు సరఫరాకు ఆటంకం కలిగితే, ప్రభుత్వం ఆ భారాన్ని వినియోగదారుల పైకి బదిలీ చేసే అవకాశం ఉందని గవర్నర్ అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాలను తగ్గించిందని, చమురు కంపెనీలు నష్టాలను భరిస్తూ ధరలను నియంత్రిస్తున్నాయని గవర్నర్ తెలిపారు. అయితే ఇది ఎంతకాలం సాధ్యమవుతుందనేది ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొన్నారు. చమురు ధరలు పెరిగితే అది దేశ ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా వస్తువుల రవాణా ఖర్చులపై ప్రభావం చూపి ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది.పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించాలని, వీలైనంత వరకు ప్రజా రవాణాను ఉపయోగించాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దేశ ప్రజలను కోరారు. బంగారం కొనుగోళ్లను ఏడాది పాటు వాయిదా వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే బంగారంపై కస్టమ్స్ సుంకాన్ని 6నుంచి 15 శాతానికి కేంద్రం పెంచింది. దీంతో బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. గత కొంతకాలంగా చమురు ధరలూ పెంచుతారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో గవర్నర్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

అమూల్, మదర్ డెయిరీ పాల ధరల పెంపు

దిల్లీ: అమూల్ బ్రాండ్‌పై పాల ఉత్పత్తులు విక్రయించే గుజరాత్ కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ (GCMMF) పాల ధరలను పెంచింది. లీటర్‌కు రూ.2 చొప్పున పెంచుతూ నిర్ణయం తీసుకుంది. మే 14 నుంచి పెరిగిన ధరలు అమల్లోకి రానున్నాయి. అమూల్ స్టాండర్డ్ మిల్క్, గేదె పాలు, ఆవు పాలు, గోల్డ్, స్లిమ్ & ట్రిమ్, టీస్పెషల్ పాల ధరలు లీటరుకు రూ.2 చొప్పున పెరగనున్నాయి. గతేడాది మే 1న చివరి సారిగా ధరలు సవరించింది. ఉత్పత్తి వ్యయం పెరిగిన నేపథ్యంలో ధరల పెంపు నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని అమూల్ తెలిపింది. పశువుల దాణా, ప్యాకేజింగ్ ఖర్చులు, చమురు ధరలు పెరుగుదల దీనికి కారణమని పేర్కొంది. పాల రకాన్ని బట్టి లీటరుకు 2.5 నుంచి 3.5 శాతం మేర ధరలు పెరుగుతున్నాయని, ఆహార పదార్థాల ద్రవ్యోల్బణంతో పోలిస్తే ఈ పెంపు తక్కువేనని పేర్కొంది.

మదర్ డెయిరీ కూడా.. మదర్ డెయిరీ కూడా పాల ధరలను పెంచింది. లీటరుకు రూ.2 చొప్పున పెంచుతున్నట్లు ప్రకటించింది. మే 14 నుంచి పెరిగిన పాల ధరలు అమల్లోకి రానున్నాయని తెలిపింది. పాల ధరలను అమూల్, మదర్ డెయిరీ పెంచిన నేపథ్యంలో ఇతర కంపెనీలూ ఇదే బాటలో పయనించే అవకాశం ఉంది.

యాపిల్‌కు పోటీగా గూగుల్‌బుక్

టెక్ దిగ్గజం గూగుల్ 'గూగుల్ బుక్' (Googlebook)ను ఆవిష్కరించింది. జెమినై ఏఐ ఆధారంగా రూపొందించిన సరికొత్త ఏఐ కేటగిరీ ల్యాప్‌టాప్‌ను తీసుకువచ్చింది. ఆండ్రాయిడ్ క్రోమ్‌ఓఎస్ ఆధారంగా ఇది పనిచేయనుంది. తాజాగా ఆండ్రాయిడ్ షో (I/O Edition 2026)లో గూగుల్ దీనిని పరిచయం చేసింది. గూగుల్‌బుక్ యూజర్లకు ఆటోమేటిక్‌గా ఆండ్రాయిడ్ యాప్స్ అందుబాటులో ఉంటాయి. వాటితోపాటు జెమినై ఏఐ ఫీచర్లను పొందొచ్చు. వీటికి క్రోమ్ ఓఎస్ ఎక్స్‌పీరియన్స్ అదనం. వాస్తవంగా ఏ ఆపరేటింగ్ సిస్టమ్‌ను వాడారో గూగుల్ (Google) అధికారికంగా వెల్లడించలేదు. అయితే ఏఐ ఇంటెలిజెన్స్ కోసం అధునాతన ఓఎస్‌ను రూపొందించినట్లు సంస్థ తెలిపింది. ఇది యాపిల్ మ్యాక్‌బుక్ నియోకు పోటీ ఇవ్వనుందని తెలుస్తోంది. 2011 మే 11న గూగుల్ తొలిసారి క్రోమ్‌బుక్‌స్‌ను ఆవిష్కరించింది. సరిగ్గా 15 ఏళ్ల తర్వాత ఈ గూగుల్‌బుక్‌ను తీసుకువచ్చింది.ఈ గూగుల్‌బుక్‌లో మ్యాజిక్ పాయింటర్, క్రియేట్ యువర్ విడ్జెట్ వంటి ఫీచర్లు ఉన్నాయి. మ్యాజిక్ పాయింటర్ ఏఐ ఆధారిత కర్సర్. దానిని గూగుల్ డీప్‌మైండ్ అభివృద్ధి చేసింది. వినియోగదారులు స్క్రీన్‌పై తమ కర్సర్‌ను ఎక్కడుంచారో దానినిబట్టి వెంటనే తగిన సూచనలు పొందే వీలుంది. ఇక, చిన్న ప్రాంప్ట్ ఇవ్వడం ద్వారా సొంతంగా విడ్జెట్‌ను రూపొందించుకోవచ్చు. గూగుల్ బుక్‌మార్క్స్ ఫైల్ బ్రౌజర్ ద్వారా ఫోన్‌లోని ఫైళ్లను యాక్సెస్ చేసుకోవచ్చు. ల్యాప్‌టాప్స్, ఫోన్ల మధ్య కనెక్టివిటీని గూగుల్‌బుక్స్ మరింత పెంచనున్నాయి.

ఐరోపా సముద్రగర్భ సేవల్లోకి అదానీ పోర్ట్స్

రూ.13,000 కోట్ల పెట్టుబడులకు సన్నాహాలు

ఐరోపాలో ప్రత్యేకమైన సముద్రగర్భ తీరప్రాంత సేవల (స్పెషలైజ్డ్ సబ్‌సీ, ఆఫ్‌షోర్ సర్వీసెస్) విపణిలోకి అడుగుపెట్టేందుకు అదానీ పోర్ట్స్ సన్నాహాలు చేస్తోంది. ఇందుకోసం అమెరికాకు చెందిన ఇంజినీరింగ్ దిగ్గజం ఓషియనీరింగ్ ఇంటర్నేషనల్‌తో అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ (ఏపీసెజ్)కు చెందిన మెరైన్ ప్లాట్‌ఫామ్ 'ఆస్ట్రో ఆఫ్‌షోర్' భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా 203031 ఆర్థిక సంవత్సరం నాటికి 200 నౌకలతో అంతర్జాతీయ మెరైన్ ఫ్లీట్ ఏర్పాటు చేయడానికి, రూ.13,000 కోట్లు కేటాయించాలని అదానీ పోర్ట్స్ లక్ష్యంగా పెట్టుకుంది. ఆఫ్‌షోర్, మెరైన్ వ్యాపార పోర్ట్‌ఫోలియో ద్వారా 203031 నాటికి రూ.6000 కోట్ల ఆదాయం ఆర్జించాలన్నది కంపెనీ ప్రణాళిక. ఆఫ్‌షోర్ లాజిస్టిక్స్, అండర్ వాటర్ ఇంజినీరింగ్, డీప్ వాటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సేవలను అందించే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ మెరైన్ ప్లాట్‌ఫామ్‌ల్లో ఒకటిగా ఎదగాలని ఏపీసెజ్ లక్ష్యంగా పెట్టుకుంది.

నౌకల కొనుగోలు, సామర్థ్యాలు ఇలా: ఈ విస్తరణలో భాగంగా ఎనర్జీ సవన్నా అనే 97 మీటర్ల బహుళ ప్రయోజిత నౌకను దుబాయ్ కేంద్రంగా పనిచేసే ఆస్ట్రో ఆఫ్‌షోర్ కొనుగోలు చేసింది. దీనికి 'ఆస్ట్రో అట్లాస్' అని పేరు పెట్టనున్నారు. 2021లో నిర్మించిన ఈ నౌక సముద్ర నీటిలో 3000 మీటర్ల కంటే ఎక్కువ లోతులో పనిచేయగలదు. ఇందులో 150 టన్నుల సబ్‌సీ క్రేన్, 100 మంది సిబ్బందికి వసతి సదుపాయాలు ఉన్నాయి. ఇది అల్మాడీప్ వాటర్ ఆఫ్‌షోర్ ప్రాజెక్టుల్లో సముద్ర గర్భ నిర్మాణాలు, కేబుల్ వేయడం, పైప్‌లైన్ ఇన్‌స్టలేషన్ పనులు చేపడుతుంది.

త్వరలోనే సెమాగ్లుటైడ్ మాత్రలు

డాక్టర్ రెడ్డీస్ వెల్లడి, మార్చి త్రైమాసిక లాభంలో 86% క్షీణత, ఒక్కో షేరుపై రూ.8 డివిడెండ్

హైదరాబాద్: ఫార్మా దిగ్గజం డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్, గత ఆర్థిక సంవత్సరం మార్చి త్రైమాసికంలో రూ.220.1 కోట్ల నికరలాభాన్ని నమోదు చేసింది. 202425 ఇదేకాల లాభం రూ.1,593.9 కోట్లతో పోలిస్తే, ఇది 86% తక్కువ. ఉత్తర అమెరికాలో లెనాలిడోమైడ్ ఔషధ విక్రయాలు తగ్గడం, పలు అసాధారణ ఖర్చులు కారణమని సంస్థ తెలిపింది. ఇదే సమయంలో కంపెనీ ఆదాయం రూ.8,506 కోట్ల నుంచి 11.6% తగ్గి రూ.7,516.2 కోట్లుగా నమోదైంది. 202526 పూర్తి ఆర్థిక సంవత్సరంలో సంస్థ నికర లాభం 24.22% క్షీణించి రూ.4,285 కోట్లకు చేరింది. ఆదాయం 3.2% వృద్ధితో రూ.33,593 కోట్లకు చేరింది. సంస్థ చేతిలో రూ.3,281 కోట్ల నగదు నిల్వలున్నాయి. లాభాలు క్షీణించేందుకు ప్రధానంగా డాక్టర్ రెడ్డీస్ వెల్లడించింది.ప్రాంతాల వారీగా చూస్తే.. అమెరికాలో ఆదాయం రూ.3,558.6 కోట్ల నుంచి 51% క్షీణించి రూ.1,756.2 కోట్లకు పరిమితమైంది. దేశీయంగా ఆదాయం రూ.1,304.7 కోట్ల నుంచి 20% పెరిగి, రూ.1,566 కోట్లకు చేరుకుంది. వర్ధమాన దేశాల నుంచి రూ.1,806 కోట్ల ఆదాయం వచ్చింది. ఐరోపా మార్కెట్ల ఆదాయం రూ.1,275 కోట్ల నుంచి 14% వృద్ధితో రూ.1,452 కోట్లకు చేరింది.

800% తుది డివిడెండ్... 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.1 ముఖ విలువ కలిగిన ఒక్కో ఈక్విటీ షేరుకు రూ.8 చొప్పున తుది డివిడెండ్ చెల్లించేందుకు కంపెనీ బోర్డు సిఫారసు చేసింది. దీనికి రికార్డు తేదీగా జులై 10ని నిర్ణయించింది.

బరువు తగ్గించే మాత్రలు.. మధుమేహ నియంత్రణ, బరువు తగ్గించే ఔషధం సెమాగ్లుటైడ్ జనరిక్ ఔషధం ఒబెడాను, అతి త్వరలోనే మనదేశంలో నోటిమాత్రల రూపంలో విడుదల చేయనున్నట్లు డాక్టర్ రెడ్డీస్ వెల్లడించింది. ఆ తర్వాత ప్రపంచ దేశాలకు ఈ మాత్రలను అందుబాటులోకి తెస్తామని వివరించింది. కెనడాలో ఈ ఔషధానికి అనుమతి పొందిన మొదటి జనరిక్ కంపెనీ తామేనని డాక్టర్ రెడ్డీస్ పేర్కొంది. బ్రెజిల్‌లోనూ జనరిక్ సెమాగ్లుటైడ్ ఇంజెక్షన్ విడుదల చేసేందుకు, అక్కడి నియంత్రణ సంస్థ అన్విసా అడిగిన ప్రశ్నలన్నింటికీ సమాధానాలు సమర్పించినట్లు వివరించింది.

స్థిరమైన వ్యాపారంతో.....;

జీవీ ప్రసాద్, సహచైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్

'అమెరికాలో జనరిక్ విక్రయాలు తగ్గడం, కొన్ని ఖర్చుల ప్రభావం ఆర్థిక ఫలితాలపై పడింది. మా బ్రాండెడ్ వ్యాపారాల పటిష్టత, అనుకూల కరెన్సీ మార్పుల వల్ల ఈ ప్రతికూలత కొంత తగ్గింది. వ్యయాల నియంత్రణ, ఉత్పత్తుల హేతుబద్ధీకరణ ద్వారా ప్రాథమిక వ్యాపారాన్ని మరింత బలోపేతం చేయడం, మార్జిన్లను మెరుగుపర్చడంపై దృష్టి సారిస్తున్నాం. వ్యాపారంలో దీర్ఘకాలిక విలువ సృష్టించేందుకు బయోసిమిలర్స్, ఆవిష్కరణ రంగాల్లో బలమైన వ్యూహాలతో ముందుకెళ్తున్నాం. 2030 నాటికి జెనరిక్స్ విభాగంలో సంస్థను అగ్రగామిగా నిలపడమే లక్ష్యం'

విపణిలోకి బ్రిక్స్ టన్ మోటార్ సైకిల్స్

హైదరాబాద్: ఐరోపా ద్విచక్ర వాహన బ్రాండ్లు బ్రిక్‌స్టన్ మోటార్ సైకిల్స్, వీఎల్ఎఫ్ స్కూటర్లు హైదరాబాద్ విపణిలో అందుబాటులోకి వచ్చినట్లు విక్రయ సంస్థ మోటోహౌస్ ఇండియా మంగళవారం ఇక్కడ ప్రకటించింది. దేశ వ్యాప్తంగా 14 విక్రయ కేంద్రాలుండగా, ఈ ఏడాదిలో కొత్తగా 16 ప్రారంభించబోతున్నామని, ప్రీమియం మోటార్ సైకిళ్లకు గిరాకీ పెరగడమే ఇందుకు కారణమని మోటోహౌస్ ఇండియా ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ తుషార్ షెల్కే వెల్లడించారు. మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో తొలి దశ కింద రూ.70 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన ప్లాంట్‌లో, ఏడాదికి 25,000 వాహనాలను ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉందని వివరించారు.

ఇష్టపడకపోతే.. మరింత కష్టపడతా!

నాతో మంచి స్నేహం కుదరాలంటే కనీసం నాలుగుసార్లు అయినా కలిసి మాట్లాడాలి అంటోంది బాలీవుడ్ హీరోయిన్ సారా అలీఖాన్. అంతేకాదు కెరీర్‌లో నెగిటివిటీని పట్టించుకోకుండా.. ప్రేక్షకులు ఆదరించే వరకు కష్టపడతానని చెప్పుకొచ్చింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సారా మాట్లాడుతూ.. ''మీరు నన్ను రెండు, మూడు సార్లు కలిసినప్పుడు నేను మీకు నచ్చకపోవచ్చు. కానీ, మనం నాలుగోసారి కలిస్తే కచ్చితంగా స్నేహితులవుతాం. నా జీవితంలోనే ఒక ఫిల్టర్ సిస్టమ్ ఉన్నట్లుంది. అందుకేనేమో నేను మీకు నచ్చాలంటే నాలుగు సార్లు అయినా కలవాలి. నా కెరీర్ ప్రారంభంలోనే ప్రేక్షకుల నుంచి చాలా ప్రేమ లభించింది. 'కేదార్‌నాథ్', 'సింబా' విడుదల తర్వాత రాత్రికి రాత్రే ఫేమ్ సాధించడంతో తొలినాళ్లలోనే అమ్మ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. నేను కూడా నిజాయతీతో పనిచేస్తే ప్రేక్షకులు ప్రేమతో ఆదరిస్తారని అప్పుడే తెలుసుకున్నా. అంతా మంచే జరగాలని ఆశిస్తూ ముందుకు సాగిపోవాలనుకున్నా. నెగిటివిటీని అస్సలు పట్టించుకోను. నా దృష్టిలో ఎలాంటి నెగిటివిటీ ఎదురైనా చివరికి పనే మాట్లాడుతుందని భావిస్తాను. ఒకవేళ ప్రేక్షకులు నన్ను ఇష్టపడకపోతే మరింత కష్టపడతాన''ని అంది. 'పతి పత్నీ ఔర్ వోదో' చిత్రంతో ఈ నెల 15 నుంచి థియేటర్లలో సందడి చేయనుంది సారా.

ప్రదర్శనకారులకే కాదు.. అందరికీ సమస్యలున్నాయి!

చిత్ర పరిశ్రమలో పంపిణీదారులు, నిర్మాతలు కూడా పలు సమస్యల్ని ఎదుర్కొంటున్నారనీ... అందరం కూర్చుని సమస్యల్ని పరిష్కరించుకోవాలి తప్ప ప్రదర్శనకారులు ఏకపక్ష నిర్ణయాలు తీసుకొని బెదిరింపు ధోరణిలో మాట్లాడటం సరికాదన్నారు పలువురు నిర్మాతలు. నాలుగైదు నెలల నుంచి సరైన సినిమాలు లేక అందరం ఇబ్బందుల్లో ఉన్నామని, 'పెద్ది' రూపంలో ఒక మంచి సినిమా వస్తున్న సమయంలో ఇబ్బందికరమైన పరిస్థితుల్ని సృష్టించడం సరైనది కాదన్నారు. సింగిల్ స్క్రీన్ థియేటర్లకు పర్సంటేజీ పంపకం విధానం కోరుతూ ఇటీవల తెలంగాణ ప్రదర్శనకారుల సంఘం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై బుధవారం నిర్మాతలు మీడియా ముందుకొచ్చి తమ వాదనని వినిపించారు. నిర్మాత యలమంచిలి రవిశంకర్ మాట్లాడుతూ ''చిత్ర పరిశ్రమలో నిర్మాతలు, పంపిణీదారులు, ప్రదర్శనకారులు ఎవ్వరూ సంతోషంగా లేరు. కానీ ప్రదర్శనకారులు తాము ఒక్కరిమే సొంత ప్రయోజనం చూసుకుని వెళ్లిపోతామనడం భావ్యం కాదు. మూడు విభాగాలు కలిసి కూర్చుని సమస్యల్ని పరిష్కరించుకోవాలి. 'హరి హర వీరమల్లు' విడుదల సమయంలోనే ఈ సమస్య తెరపైకి వచ్చింది. అప్పటి నుంచి ఎన్నో సినిమాలు విడుదలయ్యాయి. ఇన్ని సినిమాలకి లేని సమస్య ఇప్పుడే ఎందుకొచ్చింది? ఫలానా తేదీలోపే, రాత్రికి రాత్రే జరిగిపోవాలనే పట్టుదల ఎందుకు? ప్రదర్శనకారుల సమస్యలతోపాటు అందరి సమస్యల్నీ చర్చించి ఆమోదయోగ్యమైన నిర్ణయాలు తీసుకుందాం'' అన్నారు. పర్సంటేజీ విధానానికి తాము వ్యతిరేకం కాదన్నారు. నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ ''ప్రదర్శనకారులు లేనిపోని షరతులు పెట్టడంతో నిర్మాతల నుంచి ఇంకా కంటెంట్ తగ్గిపోతుంది తప్ప, దాంతో ఎవ్వరికీ ఉపయోగం ఉండదు. ఏకపక్ష నిర్ణయాలు తీసుకొని, ఫలానా తేదీ చివరి రోజు అంటూ బెదిరించినట్టుగా మాట్లాడకూడదు. ఇక్కడున్న నిర్మాతలవి యాభై శాతానికిపైగా చిత్రీకరణ పూర్తయిన సినిమాలు 25 వరకూ ఉన్నాయి. వాటిలో చిన్న, పెద్ద అన్ని సినిమాలూ ఉన్నాయి. వాటిపై ఇప్పటికే 70 శాతానికిపైగా ఖర్చు పెట్టాం. ఇలాంటి సమయంలో కొత్త విధానం తీసుకు రావాలనడం సమంజసం కాదు. కొత్తగా నిర్మించనున్న సినిమాల విషయంలో ఈ విధానం గురించి ఆలోచిస్తాం. వందల మల్టీప్లెక్స్‌లు ఉన్న ఓ పెద్ద ప్రదర్శనకారుడు సింగిల్ స్క్రీన్ థియేటర్ల కష్టాల గురించి మాట్లాడటం హాస్యాస్పదం.

మిషన్ మంగళ్ దర్శకుడితో?

'కర' సినిమాతో ఇటీవలే ప్రేక్షకుల్ని పలకరించారు తమిళ హీరో ధనుష్. దర్శకుడిగా, నటుడిగా భిన్నమైన కథలతో ప్రయాణిస్తున్న ఈయన ఖాతాలో ప్రస్తుతం రాజ్ కుమార్ పెరియసామి తెరకెక్కిస్తున్న ఓ చిత్రం ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ధనుష్ జాబితాలో మరో చిత్రం చేరినట్లు తెలుస్తోంది. 'మిషన్ మంగళ్' చిత్రంతో మంచి హిట్‌ను అందుకున్న బాలీవుడ్ దర్శకుడు జగన్ శక్తితో ఆయన ఓ సినిమా కోసం చేతులు కలిపినట్లు సమాచారం. ప్రస్తుతం జగన్ శక్తి.. అజయ్ దేవగన్ నటిస్తున్న 'రేంజర్' సినిమాతో బిజీగా ఉన్నారని, ఆ ప్రాజెక్ట్ పూర్తయ్యాక దీనికి సంబంధించిన స్క్రిప్ట్ పనుల్ని మొదలు పెట్టనున్నారని ధనుష్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. మరి ఇందులో నిజమెంత ఉందో తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.

మంగా... దేవతవే కచ్చితంగా!



సూపర్‌స్టార్ కృష్ణ మనవడు జయకృష్ణ ఘట్టమనేని కథానాయకుడిగా పరిచయం అవుతున్న చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. సీనియర్ కథానాయిక రవీనా టాండన్ కుమార్తె రషా థడానీ కథానాయిక. ప్రముఖ నటుడు మోహన్‌బాబు ముఖ్యభూమిక పోషిస్తున్నారు. అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్నారు. చందమామ కథలు పిక్చర్స్ పతాకంపై జెమిని కిరణ్ నిర్మిస్తున్నారు. అశ్వనీదత్ సమర్పకులు. 'మంగా మంగా... దేవతవే కచ్చితంగా' అంటూ సాగే ఈ చిత్రంలోని రెండో గీతాన్ని ఇటీవల ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి విడుదల చేశారు. కాసర్ల శ్యామ్ రచించిన ఈ పాటని ఎల్.వి.రేవంత్ ఆలపించగా, జీవీ ప్రకాశ్‌కుమార్ స్వరపరిచారు. వినగానే నచ్చేసే ఈ పాటలో జయకృష్ణ, రషా మధ్య కెమిస్ట్రీ మరింతగా ఆకట్టుకుంటుందని సినీ వర్గాలు చెప్పాయి. ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: జయకృష్ణ గుమ్మడి.

'పెద్ది' వేడుకలు రెండు!

చాలా రోజులుగా స్తబ్దుగా ఉన్న తెలుగు చిత్రసీమలో సందడి మొదలవుతోంది. 'పెద్ది' సినిమా విడుదలకు సమయం దగ్గర పడుతుండటమే అందుకు కారణం. వచ్చే నెల 4న ఈ చిత్రం రానున్న సంగతి తెలిసిందే. దీంతో ప్రచార కార్యక్రమాలకు రంగం సిద్ధమైంది. ఈ నెల 18న ముంబయిలో ట్రైలర్ ఆవిష్కరణ వేడుకని నిర్వహించనున్నట్టు తెలిపింది చిత్రబృందం. 23న భోపాల్‌లో ప్రత్యేక గీతం ఆవిష్కరణతోపాటు, సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ ఆధ్వర్యంలో 'సౌండ్ ఆఫ్ పెద్ది' పేరుతో సంగీత ప్రదర్శనని నిర్వహిస్తున్నట్టు సినీ వర్గాలు స్పష్టం చేశాయి. రామ్‌చరణ్ కథానాయకుడిగా... బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రమిది. జాన్వీ కపూర్ కథానాయిక. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాల్ని చేసుకుంటోన్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే అమెరికాలో ముందస్తు టికెట్ల అమ్మకాలు రికార్డు స్థాయిలో జరుగుతున్నట్టు సినీ వర్గాలు స్పష్టం చేశాయి. జూన్ 3 నుంచే ప్రీమియర్ షోలు ప్రారంభం కానున్నాయి. శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు నటించిన ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: ఆర్.రత్నవేలు, ప్రొడక్షన్ డిజైన్: అవినాశ్ కొల్లా, కూర్పు: నవీన్ నూలి, సమర్పణ: మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్.

ఖరీదైన లుక్‌లో ఊర్వశి

కేన్స్ చిత్రోత్సవంలో నటి ఊర్వశీ రౌతేలా అయిదోసారి సందడి చేసింది. ఈ వేడుకలో లావెండర్ కలర్ బేస్‌పై భారీ క్రిస్టల్ గౌనును ధరించి సినీప్రియుల దృష్టిని ఆకర్షించింది. ఆమె చేతిలోని బ్యాగ్ కూడా ప్రత్యేకంగా ఆకర్షించేలా ఉంది. మరోవైపు ఆమె లుక్ విలువ దాదాపు రూ.1400 కోట్లకు పైగానే ఉంటుందని, దీనిని కేన్స్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన లుక్‌గా అభివర్ణిస్తోంది ఫ్యాషన్ మీడియా. ఊర్వశి ధరించిన ఆ గౌనును వియత్నాంకు చెందిన జోలిపోలి కౌచర్ అనే ఫ్యాషన్ హౌస్ సహకారంతో రూపొందించారు. ఈ సందర్భంగా ఊర్వశి మాట్లాడుతూ.. ''నేను నా దేశానికి ప్రాతినిధ్యం వహించిన ప్రతిసారీ.. కేవలం ఊర్వశిని మాత్రమే కాదు.. నేను భారత దేశాన్ని. 2026 కేన్స్ ప్రారంభోత్సవంలో నా మాతృదేశమైన భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడం నాకెంతో గర్వకారణం'' అని అంది.

కేన్స్ లో అలియా కామెంట్స్.. నెట్టింట విమర్శలు

బాలీవుడ్ అగ్ర కథానాయిక అలియా భట్ ప్రస్తుతం ఫ్రాన్స్ లో జరుగుతోన్న 79వ కేన్స్ ఫెస్టివల్‌లో సందడి చేస్తున్నారు. ఈ వేదికగా భారతీయ చిత్ర పరిశ్రమలో పురుషాధిక్యత గురించి ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాశంగా మారాయి. భారతీయ బాక్సాఫీస్ వద్ద కేవలం పురుష ఆడియన్స్ ను మాత్రమే లక్ష్యంగా చేసుకుని సినిమాలు తీయడాన్ని ప్రశ్నించారు.

"ప్రపంచవ్యాప్తంగా 'బార్బీ' లాంటి మహిళా ప్రధాన చిత్రాలు భారీ విజయాన్ని సాధిస్తున్నాయి. కానీ, భారత్‌లో మాత్రం ఎప్పుడూ హీరో ప్రాధాన్యం కలిగిన చిత్రాలే ఎక్కువగా తీస్తున్నారు. 75 శాతం సినిమాలు మాస్ ఆడియన్స్‌ను దృష్టిలోపెట్టుకుని రూపొందిస్తున్నారు. మరి మహిళా ప్రేక్షకుల సంగతేంటి? వారికి కావాల్సిన సినిమాలు ఎవరు తీస్తారు?. నేను హీరో ప్రధానంగా సాగే యాక్షన్ సినిమాలు తీయొద్దని చెప్పడం లేదు.. కానీ సినిమాలు ఒక వర్గం కోసం మాత్రమే కాదని.. అందరి కోసం రూపొందించాల్సిన అవసరం ఉందని చెబుతున్నా. సినిమాల్లో ప్రధాన పాత్రలో ఎవరు నటిస్తున్నారనేది ప్రేక్షకులు చూడరు. వాళ్లు కథను మాత్రమే చూస్తారు" అని అలియా స్పష్టం చేశారు.

ప్రస్తుతం ఈ కామెంట్స్ వైరల్ అవుతుండగా.. నెటిజన్‌లు అలియాను విమర్శిస్తున్నారు. గతంలో తన భర్త నటించిన 'యానిమల్' హింసాత్మకంగా ఉందని కామెంట్స్ వచ్చినప్పుడు అలియా ఆ చిత్రాన్ని సమర్థించడాన్ని గుర్తుచేస్తున్నారు. ఇప్పుడు కేన్స్‌లో ఇలా మాట్లాడటం ఎందుకంటూ కామెంట్స్ చేస్తున్నారు. మరోవైపు 'ధురంధర్' చిత్రంపై ఆమె ఇప్పటికీ మౌనం వహించడాన్ని కూడా తప్పు పడుతున్నారు.

కింగ్ కొట్టేశాడు.. కోహ్లి మెరుపు శతకం

మంచి ఫామ్‌లో ఉన్న ఆర్సీబీ ఐపీఎల్ 19 ప్లేఆఫ్‌స్‌కు మరింత చేరువైంది. ఆల్‌రౌండ్ ఆధిపత్యాన్ని ప్రదర్శించిన ఈ డిఫెండింగ్ ఛాంపియన్.. ఎనిమిదో విజయంతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. విరాట్ కోహ్లి మెరుపు శతకం చేసిన వేళ.. ఆర్సీబీ బుధవారం కోల్‌కతా నైట్‌రైడర్‌స్‌ను అలవోకగా ఓడించింది. 11 మ్యాచ్‌ల్లో ఆరో ఓటమి చవిచూసిన కేకేఆర్, ప్లేఆఫ్స్ రేసు నుంచి దాదాపుగా నిష్క్రమించినట్లే.రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సత్తా చాటింది. ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో కోల్‌కతాపై ఘనవిజయం సాధించింది. రఘువంశీ (71; 46 బంతుల్లో 7×4, 3×6), రింకు సింగ్ (49 నాటౌట్; 29 బంతుల్లో 3×4, 2×6) రాణించడంతో మొదట కోల్‌కతా 4 వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది. అనంతరం బంతితో కేకేఆర్ తేలిపోయింది. విరాట్ కోహ్లి (105 నాటౌట్; 60 బంతుల్లో 11×4, 3×6) సూపర్ సెంచరీ సాధించడంతో లక్ష్యాన్ని బెంగళూరు 19.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. దేవ్‌దత్ పడిక్కల్ (39; 27 బంతుల్లో 7×4) కూడా రాణించాడు. విరాట్ ధనాధన్: ఛేదనలో ఓపెనర్ బెతెల్ (15) త్వరగానే ఔటైనప్పటికీ విరాట్ కోహ్లి జోరుతో బెంగళూరు అలవోకగా విజయాన్నందుకుంది. గత రెండు మ్యాచ్‌ల్లో డకౌటైన కోహ్లి ఈసారి అదరగొట్టాడు. వీలైనప్పుడల్లా బంతిని బౌండరీ దాటిస్తూ జట్టును లక్ష్యం దిశగా నడిపించాడు. వైభవ్ అరోరా ఓవర్లో నాలుగు ఫోర్లు కొట్టిన అతడు.. కార్తీక్ త్యాగి బౌలింగ్‌లో ఓ బంతిని సిక్స్‌గా మలిచాడు. పడిక్కల్ కూడా బ్యాట్ ఝుళిపించాడు. త్యాగి, నరైన్ ఓవర్లలో రెండేసి ఫోర్లు దంచేశాడు. పదో ఓవర్లో ఆర్సీబీ స్కోరు 100 దాటింది. కోహ్లి 32 బంతుల్లోనే అర్ధశతకం సాధించాడు. పది ఓవర్ల తర్వాత కూడా కోహ్లి ఎలాంటి శ్రమ లేకుండా పరుగులు రాబట్టాడు. అయితే పడిక్కల్‌ను త్యాగి ఔట్ చేయడంతో 92 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. అతడి స్థానంలో వచ్చిన పాటీదార్ (11) సాధికారికంగా ఆడలేకపోయినా, కోహ్లి బౌండరీల వేట కొనసాగించడంతో ఆర్సీబీ లక్ష్యం దిశగా సాగింది. పాటీదార్‌ను నరైన్ ఎక్కువ సేపు నిలవనివ్వలేదు. ఆఖరి నాలుగు ఓవర్లలో బెంగళూరుకు 36 పరుగులు అవసరమయ్యాయి. జోరుమీదున్న కోహ్లి ప్రత్యర్థికి తమపై ఒత్తిడి తెచ్చే అవకాశమివ్వలేదు.

ధనాధన్ బ్యాటింగ్‌ను కొనసాగించిన అతడు.. అనుకుల్ రాయ్ ఓవర్లో ఫోర్, సిక్స్‌తో సమీకరణాన్ని తేలికగా మార్చేశాడు. డేవిడ్ (2) కూడా ఔటైనా.. ఎలాంటి నాటకీయతకు అవకాశమివ్వకుండా జితేశ్ (8 నాటౌట్)తో కలిసి కోహ్లి పని పూర్తి చేశాడు. ఈ క్రమంలో అతను 58 బంతుల్లో ఐపీఎల్‌లో 9వ శతకాన్ని పూర్తి చేసుకున్నాడు.

రాణించిన రఘువంశీ: అంతకుముందు కోల్‌కతా ఇన్నింగ్స్‌లో రఘువంశీ ఆటే హైలైట్. అతడు ఇన్నింగ్స్‌కు వెన్నెముకలా నిలిచాడు. కోల్‌కతా టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్లు ఎక్కువ సేపు నిలవకున్నా ధాటిగా మొదలెట్టారు. డఫి బౌలింగ్‌లో వరుసగా 4, 6, 4 బాదిన అలెన్ (18).. భువనేశ్వర్ ఓవర్లో వెనుదిరిగాడు. డఫి వేసిన మరో ఓవర్లో వరుసగా 4, 6 బాదిన రహానె (19).. హేజిల్‌వుడ్ బౌలింగ్‌లో ఓ ఫోర్ కొట్టి ఔటయ్యాడు. అయిదో ఓవర్లో అతడు నిష్క్రమించేటప్పటికి కోల్‌కతా స్కోరు 48. ఆ తర్వాత రఘువంశీ నిలబడ్డాడు. రెండు కీలక భాగస్వామ్యాలతో జట్టుకు మెరుగైన స్కోరును అందించాడు. గ్రీన్‌తో మూడో వికెట్‌కు 68 పరుగులు జోడించిన అతడు.. రింకుతో కలిసి మరో 76 పరుగులు జత చేశాడు. ఈ క్రమంలో అతడు ఈ సీజన్‌లో తన నాలుగో అర్ధశతకం సాధించాడు. డఫీ బౌలింగ్‌లో లాంగాన్‌లో సిక్స్ మొదలెట్టిన రఘువంశీ... వీలైనప్పుడల్లా బంతిని బౌండరీ దాటిస్తూ స్కోరుబోర్డును నడిపించాడు. పది ఓవర్లకు కోల్‌కతా 86/2తో నిలవగా.. రఘువంశీ చక్కని బ్యాటింగ్‌ను కొనసాగించాడు. కృనాల్ బౌలింగ్‌లో ఎక్స్‌ట్రా కవర్ మీదుగా అతడ[ు కొట్టిన సిక్స్‌నైతే చూసి తీరాల్సిందే. ఇన్నింగ్స్ ఆఖరి బంతికి గానీ రఘువంశీ వెనుదిరగలేదు. గ్రీన్ కూడా తన వంతు బాధ్యతను నిర్వర్తించాడు. 24 బంతుల్లో మూడు ఫోర్లు, సిక్స్‌తో 32 పరుగులు చేసిన అతడు.. ఇన్నింగ్స్‌ను నిర్మించడంలో రఘువంశీకి సహకరించాడు. మరోవైపు రింకు దూకుడు ఆఖరి అయిదు ఓవర్లలో కేకేఆర్‌కు 51 పరుగులు అందించింది.

స్కోరు వివరాలు

కోల్‌కతా ఇన్నింగ్స్: రహానె (సి) అండ్ (బ) హేజిల్‌వుడ్ 19; అలెన్ (సి) జితేశ్ 18; రఘువంశీ రనౌట్ 71; గ్రీన్ (బ) రసిఖ్ 32; రింకు నాటౌట్ 49; ఎక్స్‌ట్రాలు 3 మొత్తం: (20 ఓవర్లలో 4 వికెట్లకు) 192; వికెట్ల పతనం: 1-23, 2-48, 3-116, 4-192; బౌలింగ్: భువనేశ్వర్ 4-0-34-1; డఫీ 4-0-48-0; హేజిల్‌వుడ్ 4-0-35-1; రసిఖ్ 4-0-35-1; కృనాల్ 4-0-39-0

బెంగళూరు ఇన్నింగ్స్: బెతెల్ (సి) అండ్ (బ) త్యాగి 15; కోహ్లి నాటౌట్ 105; పడిక్కల్ (సి) రహానె (బ) త్యాగి 39; పాటీదార్ (సి) రహానె (బ) నరైన్ 11; డేవిడ్ (సి) పాండే (బ) త్యాగి 2; జితేశ్ నాటౌట్ 8; ఎక్స్‌ట్రాలు 14 మొత్తం: (19.1 ఓవర్లలో 4 వికెట్లకు) 194; వికెట్ల పతనం: 1-37, 2-129, 3-157, 4-180; బౌలింగ్: సౌరభ్ దూబె 2.1-0-21-0; వైభవ్ అరోరా 4-0-48-0; కార్తీక్ త్యాగి 4-0-32-3; నరైన్ 4-0-31-1; గ్రీన్ 2-0-22-0; అనుకుల్ 3-0-36-0

హార్దిక్ నిజంగానే గాయపడ్డాడా.. 'ఒంటరి' అయ్యాడా?

హార్దిక్ పాండ్య ఏం చేసినా.. సంచలనమే.. సహచర ఆటగాళ్లతో ఎప్పుడు.. ఎలా ఉంటాడో అంచనా వేయడం చాలా కష్టం. ఒక్కోసారి జోష్‌గా కనిపిస్తాడు. మరికొన్నిసార్లు అంటీముట్టనట్టుగా వ్యవహరిస్తాడు. ఇప్పుడు ఎందుకు అంటారా? తాజాగా ఈ ముంబయి ఇండియన్స్ కెప్టెన్ ప్రవర్తన ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. గత రెండు మ్యాచుల్లో 'గాయం' కారణంగా బెంచ్‌కే పరిమితమైన హార్దిక్ పాండ్య నెట్‌స్‌లో తీవ్రంగా శ్రమిస్తోన్న వీడియోలు వైరల్‌గా మారాయి. అతడొక్కడే.. జట్టుతో సంబంధం లేకుండా సాధన చేస్తుండటం గమనార్హం. మరి మేనేజ్‌మెంట్ చెబుతున్నట్లుగా అతడు 'గాయపడలేదా?' అనే అనుమానం అభిమానుల్లో తలెత్తింది. ఈ సీజన్‌లో అతడి నాయకత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. పాండ్యను పక్కన పెట్టాలనే డిమాండ్లూ వచ్చాయి. ఇటు ప్లేయర్లు కూడా 'సూర్యకుమార్ యాదవ్' వైపే మొగ్గు చూపుతుండటం హార్దిక్‌ను మరింత కుంగదీసి ఉంటుందని క్రికెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అందుకే, సహచరులతో కాకుండా.. 'ఒంటరి'గా సాధన చేస్తూ వీడియోలు పెడుతున్నాడని విశ్లేషిస్తున్నారు.మేనేజ్‌మెంట్ చెబుతున్నట్లుగా హార్దిక్ పాండ్యకు గాయాలు కొత్తేమీ కాదు. చాలా రోజులు వెన్నునొప్పితో బాధ పడ్డాడు. అంతర్జాతీయ మ్యాచుల్లోనూ ఆడలేకపోయిన సందర్భాలు కోకొల్లలు. కానీ, ఆ తర్వాత ఫిట్‌నెస్‌పై చాలా శ్రద్ధ పెట్టాడు. ఇటు భారత్ తరపున అన్ని ఫార్మాట్లలోనూ ఆడటం లేదు. ఇలాంటప్పుడు 'గాయాల' సమస్య అనేది అతడికి లేదనేది కొందరి వాదన. ఐపీఎల్‌లోనూ పూర్తిస్థాయి ఓవర్లు బౌలింగ్ చేసిన దాఖలాలు తక్కువే. ఇలాంటప్పుడు పాండ్యను పక్కనపెట్టేందుకు 'గాయం' అనేది కేవలం సాకుగానే మేనేజ్‌మెంట్ చెబుతోందనేది పలువురి విశ్లేషణ. ముంబయి ప్రధాన కోచ్ మహేల జయవర్ధనే మాత్రం 'గాయం' కారణంగానే ఆడలేకపోయినట్లు చెప్పాడు. ఇటీవల 'గర్ల్‌ఫ్రెండ్స్' వ్యవహారంలో హార్దిక్ పాండ్య పేరే ప్రముఖంగా వినిపించింది. మహీకాతో కలిసి చెట్టాపట్టాల్ వేసుకొని తిరుగుతూ కనిపించిన వీడియోలూ బీసీసీఐ దృష్టికి వెళ్లాయి. దీంతో మైదానం లేదా హోటళ్లలో 'స్నేహితురాళ్ల'కు అనుమతి లేదని స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. ఇదేమైనా హార్దిక్‌ను బాధ పెట్టిందా? అనే చర్చ మొదలైంది. ఒకవైపు ముంబయి ఇండియన్స్ ప్లేఆఫ్స్ రేసు నుంచి వైదొలగడం.. ఇటువైపు 'గర్ల్‌ఫ్రెండ్' వ్యవహారంలో నెట్టింట తన పేరు ప్రచారం కావడంతో బాధపడి ఉండొచ్చనే అభిప్రాయమూ వ్యక్తమవుతోంది. అటు ఫామ్‌ఫరంగానూ గొప్పగా లేకపోవడంతో అతడిని 'గాయం' కారణంగా పక్కనపెట్టి ఉండొచ్చని తెలుస్తోంది. అయితే, జాతీయ జట్టుకు 'సెలక్షన్స్' కోసం సాధన చేస్తున్నాడనేది కొందరి వాదన. ఇంగ్లాండ్, ఐర్లాండ్ పర్యటనల కోసం టీమ్‌ఇండియాను బీసీసీఐ ఎంపిక చేయాల్సి ఉంది. ఈ సీజన్‌లో ముంబయి మరో మూడు మ్యాచుల్లో ఆడనుంది. ఇందులో గెలిచినా ప్లేఆఫ్‌స్‌కు చేరుకోదు. వచ్చే సీజన్‌లో భారీ ప్రక్షాళన ఉండే అవకాశాలు ఎక్కువ. 'కెప్టెన్' హార్దిక్ పాండ్యను తప్పించి కొత్త వారికి ఛాన్స్ ఇవ్వొచ్చు. ఈ రేసులో సూర్య లేదా బుమ్రా ఉండే అవకాశం ఉంది. ఇక పాండ్య కూడా ముంబయిని వదిలి వేరే ఫ్రాంచైజీకి వెళ్లినా ఆశ్చర్యపోనక్కర్లేదేమో. అతడి కోసం లఖ్‌నవూ సూపర్ జెయింట్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్ పోటీపడే అవకాశం ఉంది. రిషభ్ పంత్ సారథిగా ఉన్నా.. ఎల్ఎస్‌జీ విజయాల కోసం ఎదురుచూస్తోన్న పరిస్థితి. మరోవైపు కోల్‌కతాకు 'సారథి' కొరత వేధిస్తోంది. ఇలాంటి సమయంలో పాండ్య ఏం చేస్తాడో మరి..

ప్రిక్వార్టర్స్ లో సింధు, శ్రీకాంత్

బ్యాంకాక్: థాయ్‌లాండ్ ఓపెన్ ప్రపంచ టూర్ సూపర్ 500 టోర్నీలో భారత అగ్రశ్రేణి షట్లర్లు పి.వి.సింధు, కిదాంబి శ్రీకాంత్, లక్ష్యసేన్ ముందంజ వేశారు. బుధవారం జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో ఆరో సీడ్ సింధు 219, 2112తో సియోటాంగ్ (చైనీస్ తైపీ)ను చిత్తుచేసి ప్రిక్వార్టర్‌ఫైనల్లో అడుగుపెట్టింది. మాళవిక బాన్సోద్ 1321, 2624, 2113తో వెన్ జాంగ్ (కెనడా)పై, దేవిక సిహాగ్ 2119, 1321, 2115తో నత్సుకి నిదైరా (జపాన్)పై గెలిచి ప్రిక్వార్టర్స్ చేరుకున్నారు. ఉన్నతి హుడా 2111, 1721, 1621తో పోర్న్‌పావీ (థాయ్‌లాండ్) చేతిలో, తన్విశర్మ 1721, 821తో హినా అకెచి (జపాన్) చేతిలో, అన్మోల్ ఖార్బ్ 2119, 1321, 1821తో చెన్ యుఫెయ్ (చైనా) చేతిలో పరాజయం చవిచూశారు. పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్ 2116, 2117తో జేసన్ హెంగ్ (సింగపూర్)పై, శ్రీకాంత్ 2114, 2115తో లో కీన్ యూ (సింగపూర్)పై గెలిచి ప్రిక్వార్టర్స్‌లోకి ప్రవేశించారు. ఆయుష్ శెట్టి 1321, 2117, 421తో కొడయ్ నరవొక (జపాన్) చేతిలో, తరుణ్ మన్నెపల్లి 1221, 1621తో కొకి వతనబె (జపాన్) చేతిలో ఓడారు.

పంజాబ్ పుంజుకునేనా?

ధర్మశాల: బంతితో, బ్యాటుతో తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించింది.. ఏడు మ్యాచ్‌ల్లో అజేయంగా నిలిచింది.. జోరుమీదున్న ఆ జట్టు ప్లేఆఫ్స్ చేరడం లాంఛనమే అనుకున్నారంతా! కానీ అనూహ్యంగా తడబడింది.. వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో పరాజయం పాలైంది.. ప్లేఆఫ్‌స్‌లో స్థానం కోసం పోరాడాల్సిన పరిస్థితికి చేరుకుంది. 11 మ్యాచ్‌ల్లో 13 పాయింట్లతో ఉన్న ఆ జట్టుకు కనీసం రెండు విజయాలు అవసరం. ఇదీ ఐపీఎల్ 19లో పంజాబ్ కింగ్స్ పరిస్థితి. గురువారం ఆ జట్టు ముంబయి ఇండియన్స్‌ను ఢీకొంటుంది. పరాభవ పరంపరకు పంజాబ్ ఎలా అడ్డుకట్ట వేస్తుందన్నది ఆసక్తికరం. బౌలింగ్‌లో లోపాలున్నా బలమైన బ్యాటింగ్ వల్ల టోర్నీ ప్రథమార్ధంలో పంజాబ్ నెగ్గుకొచ్చింది. కానీ దిల్లీపై మంచి స్కోరే చేసినా పంజాబ్‌కు అది సరిపోలేదు. చివరి అయిదు ఓవర్లలో పేసర్ల పేలవ బౌలింగ్‌తో ఆ జట్టు దెబ్బతింది. ఈ ఐపీఎల్‌లో అన్ని జట్లలో అత్యంత పేలవ ఎకానమీ ఉన్న పేస్ దళం అర్‌ష్‌దీప్ సింగ్ నేతృత్వంలోని పంజాబ్‌దే. అర్‌ష్‌దీప్ చాలా మ్యాచ్‌ల్లో ఓవర్‌కు పదికి పైగా పరుగులిచ్చాడు. ఈ మ్యాచ్‌తోనైనా పేసర్లు పుంజుకుంటారని పంజాబ్ ఆశిస్తోంది. బ్యాటింగ్‌లో ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ తిరిగి పరుగుల బాట పట్టాల్సివుంది. పంజాబ్ క్యాచింగ్, గ్రౌండ్ ఫీల్డింగ్ కూడా బాగా మెరుగుపడాలి. మరోవైపు ఈ టోర్నీలో ముంబయి ఇండియన్స్ ప్రదర్శన పేలవం. 8 పరాజయాలతో ఇప్పటికే టోర్నీ నుంచి నిష్క్రమించింది. అయితే ఇక కోల్పోయేదేమీ లేని స్థితిలో ఆ జట్టు స్వేచ్ఛగా ఆడే అవకాశముంది. అది పంజాబ్‌కు ప్రమాదమే. చిన్న గాయం వల్ల గత రెండు మ్యాచ్‌ల్లో ఆడలేపోయిన కెప్టెన్ హార్దిక్ పాండ్య.. ఈ పోరులైనా బరిలోకి దిగుతాడో లేదో చూడాలి.

టీ20 వరల్డ్ కప్ వార్మప్ మ్యాచ్‌ల షెడ్యూల్ విడుదల

మహిళల టీ20 ప్రపంచకప్ 2026 వార్మప్ మ్యాచ్‌ల షెడ్యూల్‌ను ఐసీసీ బుధవారం విడుదల చేసింది. ప్రధాన టోర్నీ ప్రారంభానికి ముందు అన్ని జట్లు సన్నద్ధం కావడానికి వీలుగా ఈ వార్మప్ మ్యాచ్‌లు జూన్ 6 నుండి 10 వరకు జరగనున్నాయి. ఈ టోర్నీలో పాల్గొనే మొత్తం 12 జట్లు తలో రెండు ప్రాక్టీస్ మ్యాచ్‌లు ఆడుతాయి.

మొత్తం నాలుగు వేదికల్లో ఈ వార్మాప్ మ్యాచ్‌లను నిర్వహించనున్నారు. తొలి మ్యాచ్ జూన్ 6న డెర్బీ వేదికగా నెదర్లాండ్స్, స్కాట్లాండ్ మధ్య జరగనుంది. భారత్ తమ మొదటి ప్రాక్టీస్ మ్యాచ్ జూన్ 8న వెస్టిండీస్‌తో, తర్వాత జూన్ 10న ఇంగ్లండ్‌తో తలపడనుంది. ఇక ప్రధాన టోర్నీ జూన్ 12న ఎడ్‌జ్‌బాస్టన్ వేదికగా ప్రారంభం కానుంది. భారత జట్టు సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా, పాకిస్తాన్‌లతో పాటు గ్రూపుఎలో ఉంది.

మహిళల టీ20 ప్రపంచ కప్ 2026 గ్రూప్స్

గ్రూప్ 1: ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, నెదర్లాండ్స్

గ్రూప్ 2: వెస్టిండీస్, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, శ్రీలంక, ఐర్లాండ్, స్కాట్లాండ్

మహిళల టీ20 ప్రపంచ కప్ 2026 వార్మప్ మ్యాచ్‌ల షెడ్యూల్

6 జూన్ నెదర్లాండ్స్ vs స్కాట్లాండ్ (డెర్బీ) ఉదయం 10 గంటలకు

6 జూన్ దక్షిణాఫ్రికా vs ఐర్లాండ్ (లౌబరో) ఉదయం 10 గంటలకు

6 జూన్ శ్రీలంక vs పాకిస్తాన్ (డెర్బీ) మధ్యాహ్నం 3 గంటలకు

6 జూన్ న్యూజిలాండ్ vs బంగ్లాదేశ్ (లౌబరో) మధ్యాహ్నం 3 గంటలకు

బాబర్‌కు మళ్లీ పాక్ టెస్టు పగ్గాలు?

కరాచి: పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ బాబర్ అజామ్ మళ్లీ టెస్టు జట్టు కెప్టెన్సీ చేపట్టనున్నట్లు తెలుస్తోంది. బంగ్లాదేశ్‌తో తొలి టెస్టులో ఘోర పరాభవం (104 పరుగుల తేడాతో) తర్వాత కెప్టెన్‌ను మార్చాలని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఆలోచిస్తున్నట్లు సమాచారం. సారథిగా, బ్యాటర్‌గా షాన్ మసూద్ విఫలమవడంతో అతడిపై తీవ్ర విమర్శలొచ్చాయి. ఇప్పటిదాకా మసూద్ సారథ్యంలో పాకిస్థాన్ 15 టెస్టులాడగా.. 11 ఓటములు చవిచూసింది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ నేపథ్యంలో ఆ జట్టు ఈ ఏడాది మరో ఏడు మ్యాచ్‌లు ఆడనుంది. బాబర్ అజామ్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించేందుకు ఇదే సరైన సమయమని పాకిస్థాన్ భావిస్తున్నట్లు ఆ జట్టు వర్గాలు తెలిపాయి. మోకాలి గాయం కారణంగా మొదటి మ్యాచ్‌లో బరిలో దిగని అజామ్.. రెండో టెస్టుకు అందుబాటులోకి రానున్నాడు. అతడు ఫామ్‌లోకి వస్తే తిరిగి కెప్టెన్ అయ్యే అవకాశాలు మెరుగవుతాయి. జట్టు పగ్గాలు అందుకునేందుకు అతడు కూడా సుముఖంగానే ఉన్నట్లు సమాచారం. వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్ ఉన్న నేపథ్యంలో.. మెల్లగా వన్డే జట్టుకూ బాబర్‌నే కెప్టెన్ చేయాలని పీసీబీ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. బాబర్ గతంలో మూడు ఫార్మాట్లలో జట్టును నడిపించాడు. 2023లో టెస్టు, వన్డే జట్ల బాధ్యతల నుంచి బాబర్‌ను తప్పించిన పీసీబీ.. 2024లో టీ20 కెప్టెన్‌గానూ అతడిపై వేటు వేసింది.